1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

మంగళవారం | ఫిబ్రవరి 18, 2025 | www.navatelangana.com

ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

- డీఎంహెచ్ ఓ రాజశ్రీ

నవతెలంగాణ-ఆర్మూర్



ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని డిఎంహెచ్ఓ రాజశ్రీ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జిల్లా కంటి వైద్య నిపుణులు డాక్టర్ భుజంగారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని డీఎంహెచ్ఓ రాజశ్రీ సోమవారం పరిశీలించారు. కంటి పరీక్షలకు మోర్తాడు, పోచంపాడు నుండి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు వచ్చి కంటి పరీక్షలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రమేష్ ,ఆస్పత్రి సూపరిడెంట్ రవికుమార్, వైద్యులు ఏలేటి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయునిపై ఫోక్సో కేసు నమోదు

నవతెలంగాణ-గాంధారి



విద్యాబుద్ధులు నేర్పి విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దాల్సిన ఓ ఉపాధ్యాయుడు వికృత చేష్టలకు పాల్పడ్డాడు. కూతురు వయసు ఉన్న విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో సదరు బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు సదరు ఉపాధ్యాయుడిపై ఫోక్సో కింద సోమవారం కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. గాంధారి మండలంలోని ఒక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోషల్ టీచర్‌గా పనిచేస్తున్న రమేష్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన పాఠశాలలో చదువుకునే ఒక విద్యార్థినితో అసభ్యకరంగా మాట్లాడుతూ, అసభ్యకరంగా ప్రవర్తించాడు. సబ్జెక్టుకి సంబంధించిన విషయాలు ఫోన్‌లో తెలుపుతానని చెప్పి తల్లిదండ్రుల ఫోన్ నెంబర్ తీసుకొని అట్టి ఫోన్‌కు అసభ్యకరంగా వాట్సాప్ మెసేజ్ చేయగా అట్టి విషయం తల్లిదండ్రులకు తెలియడంతో తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

- ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి చర్యలు తీసుకోవాలి
- సమగ్ర కుటుంబ సర్వేకు మరోసారి అవకాశం
- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి



వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్..



ప్రజావాణిలో వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్

జిల్లా, మండల స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, తమ శాఖలకు సంబంధించిన పనులను పర్యవేక్షించాలని, క్షేత్ర స్థాయిలోని అధికారులతో సమీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలని తెలిపారు. మొత్తం 58 అర్జీలు వచ్చినట్టు తెలిపారు. భూ సమస్యలు, రైతు భరోసా, వ్యక్తిగత సమస్యలు వంటి దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు.

అనంతరం అధికారులతో వివిధ అంశాలపై చర్చించారు.

జిల్లా, మండల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, తమ శాఖకు సంబంధించిన పనులను పర్యవేక్షించాలని, క్షేత్ర స్థాయిలోని అధికారులతో సమీక్షలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తహసీల్దార్లు ఎల్.ఆర్.ఎస్., ధరణీ వంటి వాటిని పరిశీలించి చర్యలు చేపట్టాలని తెలిపారు. మండల పరిషత్ అధికారులు ప్రాపర్టీ టాక్స్, పారిశుధ్యం, సెగ్రిగేషన్ షెడ్స్, నర్సరీ, మొక్కల పెంపకం వంటి వాటిపై సమీక్షలు నిర్వహించి, చర్యలు తీసుకోవాలని తెలిపారు. వివిధ పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలకు సంబంధిత శాఖల అధికారులు రిజైండర్స్ ఇవ్వాలని అన్నారు. వీటిపై త్వరలో సమీక్షించనున్నట్టు తెలిపారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కు దరఖాస్తులు చేసుకోవచ్చు

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఇటీవల పాల్గొనని కుటుంబాల వివరాలు నేటి నుండి 28 వరకు ఇటీవల సర్వే లో నమోదు చేసుకొనని కుటుంబాల వివరాలు ఎంట్రీ చేసుకునే విధంగా ప్రభుత్వం మరొక అవకాశం కల్పించిందని తెలిపారు. సర్వే కు సంబంధించిన కుటుంబ వివరాలు నమోదు చేసుకునేందుకు మండల అభివృద్ధి అధికారి కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజా పాలన సేవా కేంద్రాల్లో నిర్ణీత పాఫార్మాలో పూర్తి వివరాలు నమోదు చేసుకోవచ్చని, లేదా ప్రభుత్వం ఇట్టి విషయంలో ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 040- 21111111 నకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సదరు కుటుంబ వివరాలు తెలియజేయవచ్చని, అట్టి వివరాల ఆధారంగా ఆ కుటుంబం వద్దకు సిబ్బందిని పంపించి సర్వే వివరాలను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర స్థాయి నుండి వచ్చే సమాచారాన్ని సంబంధిత మండల అధికారులకు పంపించడంటీజరుగుతుందని, వాటిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. లేదా ప్రభుత్వ వెబ్ సైట్ http://seeepcsurvey.cgg.gov.in నుండి దరఖాస్తును డౌన్ లోడ్ చేసుకొని పూర్తి వివరాలు నమోదు చేసి ప్రజాపాలన సేవా కేంద్రంలో అందించవచ్చని తెలిపారు. అట్టి వివరాలు ఆన్ లైన్ లో పొందపరాచడం జరుగుతుందని తెలిపారు.

బీజేపీని నిలువరించాలి

- గ్రాడ్యుయేట్స్ అంతా ఆలోచించి ఓటు వేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు



మాట్లాడుతున్న రమేశ్‌బాబు

నవతెలంగాణ-ఆర్మూర్

గ్రాడ్యుయేట్స్ అంతా ఆలచించి ఓటు వేయాలని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థినీ ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మేధావులకు పిలుపునిచ్చారు. పట్టణంలోని శాస్త్రినగర్‌లో పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రధానంగా బిజెపి.. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయటం, ఆదానీ, అంబానీలకు కట్టబెట్టడం తప్ప మరొకటి చేయడం లేదని అన్నారు. సామాన్య ప్రజలపై భారాలు వేస్తూ ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. గత పది సంవత్సరాల్లో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఒక్క ఉద్యోగం కల్పించలేదని కార్మికులకి పని భారాన్ని పెంచుతూ పెట్టుబడిదారులకు లాభాలు తీసుకొచ్చే విధంగా చట్టాలను మారుస్తుందని అన్నారు. దేశంలో పేదలకు ఉపయోగపడే సబ్సిడీలను తొలగించి బలిసినోళ్లకు దోచి పెడుతుందని అన్నారు. కలిసిమెలిసి ఉన్న ప్రజల మధ్య చిచ్చు పెట్టి రెచ్చగొడుతుందని మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని అందుకే ఆ పార్టీని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడించాలని మేధావులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్, పట్టణ కార్యదర్శి కుతాడి ఎల్లయ్య, టీ భూమన్న ,కులదీప్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ బెట్టింగ్‌లో రూ.1.30 కోట్లు లాస్

- అప్పుతీర్చే మార్గం లేక యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-కామారెడ్డి



ఆన్‌లైన్ బెట్టింగ్‌లో అప్పు చేసి డబ్బులు పెట్టగా రూ.1.30 కోట్లు నష్టపోగా.. చేసిన అప్పులు తీర్చలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవునిపల్లి గ్రామానికి చెందిన దేవల సంజయ్ (29) గత రెండు సంవత్సరాల నుండి యాప్‌లలో ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటుపడ్డాడు. మొదటగా ఆడిన సమయంలో అతనికి డబ్బులు రావడంతో అత్యధిక డబ్బులు వస్తాయని ఆశతో అప్పు చేసుకుంటూ బెట్టింగ్ యాప్‌లో గేమ్స్ ఆడుతున్నాడు. ఈ క్రమంలోనే సుమారుగా రూ.80 లక్షల వరకు పోగొట్టుకున్నారు. ఇతరాత్ర 50 లక్షల వరకు అప్పులు చేసినట్టు సమాచారం. దాంతో అప్పులు తీర్చే మార్గం కోసం ఆలోచిస్తూ ఉండేవాడనీ, ఉన్న ఇంటిని అమ్మడానికి ప్రయత్నించినా అనుకున్నంతగా అమౌంట్ రాకపోవడంతో ఆ నిర్ణయాన్ని విరమించుకున్నాడు. ఇతరత్రా ఆస్తులేమి లేకపోవడంతో ఇంట్లోనే సోమవారం తెల్లవారుజామున ఒంటిగంటకు బెడ్ రూమ్‌లోని ఫ్యాన్ కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు సంజయ్‌కు భార్య శ్రీలత, మూడు సంవత్సరాల కూతురు, ఏడాది వయసున్న కుమారుడు ఉన్నారు. భార్య శ్రీలత ఆరు నెలల క్రితం తన తల్లి గారి ఊరైన తాడువాయి మండలం కృష్ణాజిగాడు గ్రామానికి వెళ్లిపోయి అక్కడే ఉంటుందని సోమవారం ఉదయం ఆమెకు ఫోన్ చేయగా ఆమె వచ్చి చూసేసరికి మృతి చెంది ఉన్నాడని తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని దేవునిపల్లి ఎస్సై రాజు తెలిపారు.

ఇక మా వల్ల కాదు

- పెండింగ్ బిల్లులు చెల్లించకుంటే మార్చ్ నుంచి పంచాయతీ నిర్వహణ తమవల్ల కాదని కార్యదర్శుల ఆవేదన

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్/బిచ్కుంద



నాగిరెడ్డిపేట్‌లో వినతిపత్రం అందజేస్తున్న కార్యదర్శులు

వెంటనే పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ నిర్వహణ బిల్లులు (ఐఎఫ్ఎంఎస్) వెంటనే చెల్లించాలని లేకుంటే మార్చ్ 1 నుండి గ్రామ పంచాయతీ నిర్వహణ కష్టమని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో ప్రభాకర్ చారికు నాగిరెడ్డిపేట్ పంచాయతీ కార్యదర్శులు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2024 ఫిబ్రవరి నుండి పాలకవర్గం లేకపోవడంతో గత సంవత్సరం నుండి ఇప్పటివరకు సంవత్సరం కాలం పాటు గ్రామపంచాయతీ నిర్వహణకు కావలసిన నిధులను క్రెడిట్ ద్వారా నిర్వహించినట్టు తెలిపారు. తమకు ఉద్దెర ఇచ్చిన పెట్రోల్ బంక్ యజమానులకు ఇతర వస్తువులకు సంబంధించిన దుకాణ దారులకు బిల్లులు ఇవ్వకపోవడంతో గ్రామపంచా యతీకు సంబంధించి ఎలాంటి క్రెడిట్ ఇవ్వడం లేదని వారు తెలిపారు. ఐఎంఎఫ్ ద్వారా చెక్కులను దుకాణదారులకు ఇచ్చామని, అందులో నిధులు లేకపోవడంతో వారు తిరిగి క్రెడిట్ ఇవ్వడం లేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈనెల చివరి నాటికి పెండింగ్ బిల్లులు చెల్లించాలి లేకుంటే గ్రామపంచాయతీ నిర్వహణ తమ వల్ల కాదని తేల్చి చెప్పేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జీపీలకు నిధులు విడుదల చేయాలి

బిచ్కుంద : గత ఆగస్టు నుండి గ్రామపంచాయతీ నిధులు విడుదల కాక గ్రామపంచాయతీల నిర్వహణ కష్టంగా మారిందని, నిధులు విడుదల చేయాలని మండలంలోని గ్రామ కార్యదర్శిలు సోమవారం ఎంపీడీవో గోపాలకృష్ణకు వినతిపత్రం సమర్పించారు. గత సంవత్సరం ఫిబ్రవరిలో పాలకవర్గం కాల పరిమితి ముగియడంతో గ్రామ గ్రామపంచాయతీలో రోజువారి నిర్వహణ గ్రామ కార్యదర్శులు నిర్వహిస్తున్నారు. ఫార్మ్ లకు ఇచ్చిన చెక్కులు గత ఆగస్టు నుండి పెండింగ్‌లో ఉన్నాయని తిరిగి ఎలాంటి సామాగ్రి తీసుకురావడానికి వీలు లేకుండా పోయిందని ప్రస్తుతం గ్రామపంచాయతీలో నిర్వహణ కష్టంగా మారిందని వెంటనే నిధులు విడుదల చేయాలంటూ వినతీ పత్రంలో కార్యదర్శులు కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల కార్యదర్శులు ఉన్నారు.

బీర్కూర్ సహకార సంఘం ఛైర్మన్ రాజీనామా

నవతెలంగాణ-బీర్కూర్ (నసురుల్లాబాద్)



బీర్కూర్ సహకార సంఘం ఛైర్మన్ బాధ్యతలకు కొల్లి గాంధీ రాజీనామా చేశారు. పాలకవర్గ సమావేశం నిర్వహించిన అనంతరం సహకార సంఘం సీఈఓ విఠల్ కు రాజీనామా పత్రాన్ని అందజేశారు. ఛైర్మన్ చేసిన రాజీనామా పత్రాన్ని జిల్లా అధికారికి సమర్పించడంతో జిల్లా సహకార సంఘం అధికారి సోమవారం బీర్కూర్ ఛైర్మన్ కొల్లిగాంధీ రాజీనామా పత్రాన్ని ఆమోదించినట్లు సహకార సంఘం సీఈవో విట్టలు తెలిపారు. బీర్కూరు సహకార సంఘం ఛైర్మన్ పదవికి గాంధీ రాజీనామా చేయడంతో ఈ విషయమై ఛైర్మన్ గాంధీ కి వివరణ కోరగా రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల ఛైర్మన్ పదవికి మరో ఆరు నెలలు పొడిగించడం ఎంతో అభినందనీయమని తనకు ఆరోగ్యం సహకరించక పోవడం వలనే ఛైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. బీర్కూర్ ఛైర్మన్ గా గత ఐదు సంవత్సరాలు బాధ్యతలు ఉన్నానని తనకు రైతులు ప్రజాప్రతినిధులు సహకార సంఘం పాలకవర్గం సిబ్బంది ఎంతో సహకరించాలని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బీర్కూర్ సహకార సంఘం ఛైర్మన్ కొల్లిగాంధీ రాజీనామా చేయడంతో వీర్కూరు మండలంలో సొసైటీ రాజీనామా చర్చనీయాంశంగా మారింది. బీర్కూరు సహకార సంఘంలో ఇష్టారాజ్యంగా సహకార సంఘం సిబ్బంది పనిచేస్తున్నారని సహకార సంఘం పాలన గాడి తప్పిందంటూ సర్వసభ్య సమావేశంలో పలువురు గతంలో ఆరోపించారు. దీనితో సహకార సంఘం సిబ్బంది ని గాడిలో పెట్టలేక తన రాజీనామా పత్రాన్ని సమర్పించారని ఊహగానాలు వినిపిస్తున్నాయి.

కూలీలందరికీ జాబ్ కార్డులు ఇవ్వాలి

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దివెంకట్‌రాములు
- ముగిసిన మూడు రోజుల శిక్షణ

నవతెలంగాణ-కంఠేశ్వర్



మాట్లాడుతున్న పెద్ది వెంకట్‌రాములు

ఉపాధి హామీ పనుల కోసం జాబ్ కార్డు లేని వారందరికీ జాబు కార్డులు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (వ్యకాస) వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దివెంకట్‌రాములు డిమాండ్ చేశారు. వ్యకాస ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని హమాల్‌వాడీలో గల సంఘం కార్యాలయంలో మూడు రోజుల పాటు నిర్వహించిన క్లాస్‌లు సోమవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా పెద్ది వెంకట రాములు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో పాత బడ్జెట్‌నే మళ్లీ కొనసాగిస్తూ ఉపాధి హామీకి 86వేల కోట్లు కేటాయిస్తున్నట్టుగా ప్రకటించడాన్ని ఖండిస్తున్నాం. రెండు లక్షల నలభై నాలుగు వేల కోట్ల రూపాయలు కేటాయించినట్టయితే యంత్రాల రాకతో పని దొరకని వ్యవసాయ కూలీలకు పని దొరుకుతుందని, బోగస్ జాబు కార్డులను ఏరివేస్తూ.. జాబ్ కార్డు లేని వారందరికీ జాబు కార్డులు ఇవ్వాలి. సంవత్సరానికి 200 దినాలు కల్పిస్తూ.. రోజుకు 600 కూలీ రేటు ఇవ్వాలని' డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలుతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి నిర్మాణం కోసం ఉచితంగా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డులు లేని వారందరికీ కొర్రీలు పెట్టకుండా రేషన్ కార్డు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిచో క్షేత్రస్థాయి నుంచి ఉద్యమాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్టుతెలిపారు.

కాగా ఈనెల 15,16,17 తేదీల్లో జరిగిన జిల్లా రాజకీయ అవగాహన శిక్షణా తరగతులకు హాజరైన ప్రతినిధులకు, రాష్ట్ర కేంద్రం నుంచి వచ్చిన ముఖ్య అతిథులు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, సిఐటియు జిల్లా నాయకులు మరికంటి నాగేశ్వర్, ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు రమేష్ బాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేష్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి సిర్పలింగం లకు అలాగే జిల్లా క్లాసులు జయప్రదం కావడానికి దోహదపడిన అందరికీ సంఘం జిల్లా కమిటీ పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు.

మాంసం విక్రయదారులకు నోటీసులు

- నవతెలంగాణ కథనానికి స్పందన



నోటీస్ అందజేస్తున్న అధికారులు

నవతెలంగాణ-బిచ్కుంద

కుళ్ళిన మాంసం విక్రయాలు చేపడుతున్నట్టు నవతెలంగాణ వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. గ్రామపంచాయతీ అధికారులు శివాజీ విగ్రహం పక్కనగల ఐదు మాంసం దుకాణాల యజమానులకు నోటీసులు అందజేశారు. అక్కడ ఏర్పాటు చేసిన ఐదు దుకాణాలు వెంటనే మటన్ మార్కెట్‌కి తరలించాలని ఫ్రిడ్జ్ లో స్టోర్ చేసిన లేదా కుళ్ళిన మాంసం అమ్మినట్లయితే లైసెన్స్ రద్దుచేసి కేసు నమోదు చేస్తామని నోటీస్‌లో పొందుపరిచినట్టు కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

జడ్పీహెచ్ఎస్‌లో ప్రజ్ఞోత్సవం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్



కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

నాగిరెడ్డిపేట్ మండలంలోని గోపాల్పేట్ గ్రామంలో గల జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో సోమవారం పాఠశాల సముదాయ సమావేశం నిర్వహించారు. సమావేశానికి మండలంలో ఆయా గ్రామాల పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు హాజరైయ్యారు. ప్రజ్ఞోత్సవంలో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. రాయడం , చదవడం, కథలు చెప్పడం పద్యాలు చెప్పడం వంటి రక రకాల పోటీలు నిర్వహించారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతి అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు కే వెంకట్రాంరెడ్డి, ఆర్ పి కిష్టయ్య తోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ డిమాండ్

నవతెలంగాణ-కామారెడ్డి



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

మున్సిపల్ కార్మికుల సమస్యను పరిష్కరించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షుడు కే రాజనర్సు డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనిస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్చిలో జరిగే రాష్ట్ర బడ్జెట్ సమావేశంలో మున్సిపల్ కార్మికులకు బడ్జెట్ కేటాయించాలని మున్సిపల్ కార్మికులకు ప్రతినెల 5వ తేదీన జీతాలు ఇవ్వాలని పెండింగ్‌లో ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ, 5 నెలల డబ్బులు కట్టాలని 60 సంవత్సరాలు నిండిన కార్మికుల కుటుంబంలో ఒక్కరికి చదువు రీత్యా ప్రమోషన్ కల్పించి ఉద్యోగం కల్పించాలని లేనిపక్షంలో ఆ కుటుంబానికి 10 లక్షల రూపాయలు రిటర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి పెంచిన వేయి రూపాయలు ఇవ్వాలని, వాటర్ వర్క్స్ విభాగంలో కేటగిరి వారిగా జీవో నెంబర్ 60 ప్రకారం జీతాలు పెంచి స్కిల్ వేతనం అమలు చేయాలన్నారు. ఆరోగ్య రీత్యా మున్సిపల్ కార్మికులకు డ్యూటీ కి రానీయడల బదిలీ పెట్టుకునే అవకాశాన్ని కల్పించాలని, కామారెడ్డి మున్సిపల్ లో పాత పద్ధతిన రెండు హాజరు పాయింట్లు పెట్టాలని, మున్సిపల్ కార్మికులకు రెండు జతల బట్టలు, సబ్బులు, నూనెలు, నాణ్యమైన చీపుర్లు, పనిముట్లు, ట్రెజరీ ద్వారా కాకుండా మున్సిపల్ నేరుగా జీతాలు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక సమస్యలపైన ఈనెల 19వ తేదీన ధర్నా ఉంటుందని మున్సిపల్ కమిషనర్‌కు ముందుగా వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎండి మహబూబ్ అలీ, జిల్లా.ఉపాధ్యక్షులు కాత్రియాల ప్రభు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలందించడమే లక్ష్యం

- పొలం బాటలో విద్యుత్‌శాఖ కామారెడ్డి సూపరింటెండెంట్ శ్రావణ్‌కుమార్

నవతెలంగాణ-కామారెడ్డి



మాట్లాడుతున్న శ్రావణ్‌కుమార్

రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారికి మెరుగైన సేవలను అందించడమే తమ లక్ష్యమని కామారెడ్డి విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఎన్.శ్రవణ్ కుమార్ అన్నారు. సోమవారం కామారెడ్డి రూరల్ పరిధిలోని తిమ్మకపల్లి గ్రామంలో రైతు పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి పలు సూచనలు, సలహాలను, వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తమకు సమాచారం ఇస్తే ఆ సమస్యలను పరిష్కరించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి డి ఈ కళ్యాణ చక్రవర్తి, ఏ డి ఈ కిరణ్ చైతన్య, రూరల్ ఏఈ శ్రీనివాస్, సాయి రెడ్డి, భరత్, కిషన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాల జోలికి ఉపేక్షించేది లేదు

- ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంత్‌రావు

నవతెలంగాణ-జుక్కల్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాల జోలికి వస్తే ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే తోట లక్ష్మికాంత్‌రావు అన్నారు. జుక్కల్ మండలం సోఫూర్ గ్రామం శక్తి నగర్ ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఈ నెల 8వ తేదీ శనివారం రోజు కొంతమంది దుండగులు తీసుకెళ్లి కాలువలో పడేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంత్‌రావు ఘటనా స్థలానికి వెళ్లి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. దైవ చింతన, ఆధ్యాత్మిక వెల్లివిరిసే జుక్కల్ నియోజకవర్గంలో ఇటువంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని అన్నారు. పోలీస్ అధికారులకు ఫోన్ చేసి జరిగిన దుర్ఘటనపై వేగంగా విచారణ జరపాలని,దోషులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోట్లాది భారతీయులకు స్ఫూర్తిదాయకుడు, మరాఠా యోధుడు, భరతమాత ముద్దుబిడ్డ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాల జోలికి వస్తే ఉపేక్షించేది లేదని, ఇటువంటి చర్యలకు పాల్పడే వారి బెండు తీస్తానని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని, భవిష్యత్ లో ఎవరికైనా ఇలాంటి ఆలోచనలు వస్తేనే వెన్నులో వణుకు పుట్టేలా చేస్తామని హెచ్చరించారు.

బాలుడిని పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఆర్మూర్
మున్సిపల్ పరిధిలోని యోగేశ్వర్ కాలనీ 25వ వార్డులో ఇటీవల ఓ బాలుడినిపై పిచ్చికుక్క దాడి చేయగా గాయాలయ్యాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి సోమవారం బాలుడిని పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని, బాలుడిని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పిచ్చికుక్కల దాడిలో బాలునికి గాయాలు కావడం బాధాకరమన్నారు. ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయ పాఠశాలలో ఫోక్ సాంగ్ సీడీ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఆర్మూర్
యూటూ బర్, సింగర్, రచయిత సాయికుమార్ ఫోక్ సాంగ్ సీడీని సోమవారం ఆవిష్కరిం చారు. పట్టణంలోని జర్నలిస్టు కాలోనిలోని ఆత్రేయ పబ్లిక్ స్కూల్‌లో ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మాధురి, నరేష్, రాస ఆనంద్, ప్రముఖ న్యాయవాది గంట విప్లవ్ కిరణ్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

మాదిగ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం



మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-కంఠేశ్వర్
పట్టణంలోని దీపక్ గార్డెన్స్‌లో జిల్లాస్థాయి మాదిగ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ అధ్యక్షతన ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన మంద దేవేంద్ర ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ.. ఆగస్టు ఒకటి 2024లో సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును వెంటనే అమలు చేస్తానని చెప్పిన రాష్ట్ర సీఎం రేవంతరెడ్డి వెంటనే చట్టబద్ధత కల్పించి వర్గీకరణ అమలు చేయాలని తెలిపారు. ఏక సభ్య కమిషన్ ఇచ్చిన తొమ్మిది శాతం రిజర్వేషన్లు జనాభా వాటా ప్రకారం 11 శాతానికి పెంచాలని, ఏబిసి గ్రూపులలో ఉన్న అసమానతలను సరిచేయాలని డిమాండ్ చేశారు. అలుపెరుగని పోరాటం చేసిన సామాజిక ఉద్యమకారుడు మాదిగ జాతి ముద్దుబిడ్డ మంద కృష్ణ మాదిగ పిలుపులో మాదిగ ఉద్యోగులమందరం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాదిగ ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగులు తెడ్డు గంగారం, నాంపల్లి, మహేష్, బాబా శ్రీనివాస్, శ్రీనివాస్, మారుతి రమేష్ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష, కార్యదర్శులుగా ఆజాద్, చక్రి ఎన్నిక




నవతెలంగాణ-కంఠేశ్వర్
భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 16వ నగర మహాసభ స్థానిక మల్లు స్వరాజ్యం ట్రస్ట్ సోమవారం నిర్వహించారు. ఈ మహాసభలో విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం అనేక తీర్మానాలను చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి బడ్జెట్లో కొఠారి కమిషన్ నిర్దేశించిన 30 శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నగరంలో విద్యార్థినిలకు ఉమెన్స్ డిగ్రీ కళాశాలను నిర్మించాలని తీర్మానం చేశారు. అనంతరం నూతన నగర కమిటీ 15 మందితో ఎన్నుకున్నారు. నూతన కార్యదర్శిగా కారం చక్రి, అధ్యక్షుడిగా ఆజాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా నవదీప్, వీణ, సహాయ కార్యదర్శులుగా రాణి, నిలీష్, కమిటీ సభ్యులుగా ప్రణయ్, రాజు, వినీత్, సుజిత్, మనోజ్, ఆర్వింద్, వివేక్, కిరణ్ ఎన్నికయ్యారు.

మరోసారి కుల గణన సర్వే చేపట్టడం హర్షనీయం

- **బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు దొండి రమణ**

నవతెలంగాణ-ఆర్మూర్
కులగణనలో పాల్గొనని కుటుంబాల కోసం మరో సారి సర్వే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం పట్ల బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు దొండి రమణ సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 16 నుంచి 28 వరకు కుల గణనకు 12 రోజులు అవకాశం కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిం చడం అభినందనీయమని తెలిపారు. బిసి కులగణన అనంతరం బిసి డెడికేషన్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా 42 శాతానికి రిజర్వేషన్లను పెంచడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు కుల గణన సర్వేలో పాల్గొనని వారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు. బిసి సంఘాలు, కాంగ్రెస్ కార్యకర్తలు సర్వే సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి కుటుంబాల వివరాలు నమోదు చేయించాలని, ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డితో పాటు విజ్ఞప్తి చేస్తున్నట్టు తెలిపారు.

కరెంటును అనవసరంగా తాకొద్దు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి
కాంతి వలనే మనం చూడగలుగుతున్నామని, కరెంట్‌ను అనవసరంగా తాకవద్దని అగస్త్య ఫౌండేషన్ సిఆర్పిలు అన్నారు. సోమవారం లక్ష్మాపూర్ గ్రామంలోని హైస్కూల్లో అగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైన్స్ నందు కాంతి వెలుగు ప్రయోగాలను సిఆర్పిలు విద్యార్థులకు చేసి చూపించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ శ్రీనివాస్, ప్రసన్న విద్యుత్ కాంతి ప్రయోగాలను విద్యార్థులతో చేసి చూపించారు.కాంతి పరివర్తన సూత్రాల వల్లనే వస్తువులను చూడగలుగుతున్నామని చూపించారు. నిత్యజీవితంలో కుంభాకార దర్పణాలు, పుటకార దర్పణాలు దంత చికిత్సలో ఉపయోగపడతాయని తెలియజేశారు. ఎలక్ట్రిసిటీ వల్ల గృహాల్లో బల్బులు వెలగడం నుంచి పరిశ్రమల వరకు కరెంటు ఉపయోగాలను తెలియజేశారు. మెయిన్ స్విచ్ ఆఫ్ చేసి చేతులకు గ్లౌజు ధరించి, సురక్షితంగా రిపేర్ చేసే పద్ధతులను ప్రయోగపూర్వకంగా రిసోర్స్ పర్సన్లు తెలియజేశారు. కార్యక్రమంలో పీజీహెచ్‌ఎం శ్రీనివాస్ రెడ్డి, దిలీప్, వినోద్, సైన్స్ ఉపాధ్యాయులు సదాశివ్, శ్రీనివాస్, చరణ్, సురేష్ అనురాధ, మౌనిక పాల్గొన్నారు.

ఆర్టీఏ మెంబర్‌కు సన్మానం



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్
ఇటీవల ఆర్టిఏ మెంబర్‌గా నియమిం పబడ్డ రాజా నరేందర్ కాంగ్రెస్ నాయకులను సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణును, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరాల రత్నాకర్, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబెర్ జావీద్ అక్రమ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈసందరంగా రాజానరేందర్‌ను నాయకులు సన్మానించారు.

పౌష్టికాహారాన్ని అందజేయాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ అగర్వాల్**
- **గురుకుల పాఠశాల, కళాశాల, పీహెచ్‌సీ తనిఖీ**

నవతెలంగాణ-నిజామాబాద్
ప్రభుత్వ పాఠశాలలో వసతి గృహాలతో పాటు గురుకులాల్లో చదువుకుంటున్న బాల బాలికలకు నాణ్యమైన విద్యతోపాటు పోషకాలతో కూడిన పౌష్టికాహారాన్ని అందజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ అగర్వాల్ అన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల కళాశాలను, అలాగే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని ఆయన సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి మందులకు సంబంధించిన గదులను, ల్యాబ్‌ను, అలాగే ఆయుర్వేదిక్ వైద్య విభాగానికి సంబంధించిన పలు రికార్డులను ఆయన పరిశీలించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండి రోగులకు సేవలు చేయడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన చికిత్స నిర్వహించి తమ వంతు సేవలను అందించాలని వైద్యులకు ఆదేశించారు.

గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో చదువుతున్న బాలికలకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. వంటగది, డైనింగ్ హాల్, ప్లాంట్ గది, అలాగే బాలికలకు సంబంధించిన తరగతి గదులను ఆయన పరిశీలించారు. వంట గదిలోకి వెళ్లి బియ్యంతో పాటు ఇతర కూరగాయలను, వంటకు సంబంధించిన వస్తువులను ఆయన క్షుణంగా పరిశీలించారు. కాలం చెల్లిన వంట వస్తువులను వడ్డించకుండా ముందస్తుగా ఉపాధ్యాయులు పప్పు దినుసులను, కూరగాయలను, పరిశీలించిన అనంతరమే భోజనం తయారు చేయించాలన్నారు. బాలికలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువుపై దృష్టి సారిస్తారని ఆయన గుర్తు చేశారు. అనంతరం తరగతి గదిలోకి వెళ్లి బాలికలతో ఆయన మాట్లాడారు. చక్కగా చదువుకొని పాఠశాల, కళాశాలకు అటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆయన వెంట స్థానిక పాఠశాల, కళాశాల ప్రధానాచార్యులు గంగా శంకర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శంకర్, మండల పరిషత్ అధికారి మన్మోహన్ శాస్త్రి, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజ్‌గౌడ్, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.



పప్పును పరిశీలిత్తున్న అదనపు కలెక్టర్

వైరస్‌తో నాటు కోళ్లు మృతి

- **సుమారు రూ.లక్ష 30 వేల నష్టం**



నవతెలంగాణ-నిజామాబాద్
నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన రాకేష్ గౌడ్ అనే యువకుడు పెద్ద జాతికి చెందిన నాటు కోళ్లను పెంచుతున్నారు. కాగా రాత్రి పెద్ద జాతి నాటు కోళ్లకు వైరస్ వ్యాధి సోకి మృతి చెందాయి. సుమారు 16 కోళ్లు ఒకేసారి మృతి చెందడంతో ఆయన బాధ వర్ణాతితమని చెప్పుకోవచ్చు. ఒక్కొక్క నాటు కోడి సుమారు రూ.8 వేలు ఉంటుంది. గ్రామంలో ఎక్కువగా కోళ్లు మృతి చెందుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. మృతి చెందిన పెద్ద జాతి నాటు కోళ్లను గ్రామానికి దూరంగా ఉన్న శివారులో పాతి పెట్టినట్టు గ్రామస్తులు తెలిపారు.

పశువైద్యాధికారులు స్పందించాలి..
నాటు కోళ్ల మృతి చెందడం పట్ల ఆర్థికంగా నష్టపోతున్నామని ఇందుకుగాను పశు వైద్యశాల అధికారులు స్పందించి వైరస్ వ్యాధి నివారణ పట్ల ప్రత్యేక చొరవ చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు. క్రితంలో ఆసుపత్రికి నాటు కోళ్లను చికిత్స నిమిత్తం తీసుకెళ్లినప్పటికీ వైరస్ వ్యాధి నివారణకు ప్రస్తుతం మందులను సంబంధిత జిల్లా పశు వైద్య కార్యాలయం నుంచి సరఫరా కాలేదని పశువైద్య సిబ్బంది తెలిపినట్టు గ్రామస్తులు తెలిపారు.

ఆహార కల్తీపై అంగన్వాడీ కేంద్రాల్లో అవగాహన



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి
నిజామాబాద్ జిల్లా రూరల్ డివిజన్ అధ్యక్షుడు యాటకార్ల దేవేష్, జిల్లా ఉపాధ్యక్షుడు వి. ఎన్. వర్మ ఆధ్వర్యంలో జక్రాన్‌పల్లిలోని హుస్నాబాద్ గల్లీలో రెండు అంగన్‌వాడీ కేంద్రాలు, పడ్కల్ అంగన్వాడీ కేంద్రంలో ఆహార కల్తీ-అయోడిన్ ఉప్పులో ప్లాస్టిక్ అంశంపై చైతన్య సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ.. ఆహార కల్తీ మహమ్మారి రోజు రోజుకు విజృంబిస్తున్న క్రమంలో వినియోగదారులుగా అందరూ చైతన్య వంతులు కావాలని అన్నారు. ఉప్పు, పప్పులు, వంటనూనెలు మొదలుకొని అయోడిన్ ఉప్పు ప్లాస్టిక్ సంచుల్లో అమ్మకం జరుగుతున్నందున మైక్రో ప్లాస్టిక్ కడుపులోకి చేరడంతో క్యాన్సర్ బారిన పడుతున్నారని తెలిపారు. అనంతరం తహసిల్దార్ కిరణ్మయిని కలిసి విజిలెన్స్ కమిటీలలో వినియోగదారుల ప్రతినిధులను ఆహ్వానించాలని కోరారు. ఈ క్రమంలో తహసిల్దార్ కిరణ్మయి మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో ఆహార కల్తీపై చైతన్య సదస్సులు అవసరమని, ఈ కార్యక్రమాలు చేపడుతున్న వినియోగదారుల ప్రతినిధులను అభినందించారు విజిలెన్స్ కమిటీలలో వినియోగదారుల ప్రతినిధులను తప్పనిసరిగా నియమిస్తామని తెలిపారు. ప్లాస్టిక్ ప్యాకింగ్ వల్ల అయోడిన్ ఉప్పు లక్ష్యం వృధా అయిపోతుందని, కాబట్టి అన్ని రకాల ఉప్పు తయారీదారులు ప్లాస్టిక్ కవర్ లలో ప్యాకింగ్ చేయరాదని తెలిపారు. ఆహార భద్రతా ప్రమాణాల చట్టం 2013 నిబంధనల ప్రకారం ఆహార పదార్థాలను ఒక వేళ ప్యాకింగ్ లో చేస్తే, ఆ ప్లాస్టిక్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాలు ప్యాకింగ్‌పై ముద్రించాలని తెలిపారు. అయోడిన్ ఉప్పు తయారీ సంస్థలు నాసిరకం ప్లాస్టిక్ కవర్‌లలో ఉప్పు ప్యాకింగ్ చేసి, చిన్న పిల్లలతో సహా అందరికీ క్యాన్సర్ రావడానికి కారణం అవుతున్నారని సాంబరాజు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పెందోట అనిల్ కుమార్, , ఉపాధ్యక్షుడు వి.యస్.వర్మ, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, రూరల్ ఇంచార్జీ కార్యదర్శులు యాటకర్ల దేవేష్,గైని రత్నాకర్, మహదేవుని శ్రీనివాస్, అంగన్వాడీ సూపర్వైజర్ల రాణి అంగన్వాడి టీచర్, శోభ, అంగన్వాడి వెల్పర్స్, విద్యార్థులు, బాలింతలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు

యాదగిరి త్యాగాల వారసత్వాన్ని కొనసాగిద్దాం

- **కామ్రేడ్ కేజీ రామచందర్, కే.రమ**
- **సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు**

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ యాదగిరి వారసత్వాన్ని కొనసాగిద్దామని సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కామ్రేడ్ కేజీ రామచందర్, కే. రమ అన్నారు. యాదగిరి సంతాప సభను పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించారు. ముందుగా పార్టీ శ్రేణులు యాదగిరన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళి అర్పించడం జరిగింది. ఈ సంతాప సభకు సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తలుగా వచ్చిన సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కేజీ రామచందర్, కే.రమ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాన్ని తృణప్రాయంగా త్యజించి, విప్లవోద్యమమే జీవితంగా, ఆదర్శవంతంగా బతికిన కామ్రేడ్ యాదగిరన్న కమ్యూనిస్టు శ్రేణులకు ఆదర్శమన్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా జిల్లా కార్యదర్శిగా పనిచేశారన్నారు. జీవితాంతం ఆదర్శంగా నిలిచి, మరణించిన తర్వాత కూడా వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం తమ శరీరాన్ని, మరొకరి చూపు కోసం తన నేత్రాలను దానంచేశారన్నారు. ఎమర్జెన్సీ సమయంలో పార్టీ నిర్ణయం మేరకు ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలివేసి, రహస్య జీవితానికి వెళ్ళాడన్నారు. కామ్రేడ్ యాదగిరన్న త్యాగాల వారసత్వాన్ని నిలుపుటకు కృషి చేయడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. అరుణోదయ కళాకారులు తమ పాటలతో నివాళి అర్పించారు. సంతాప సభలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి.ప్రభాకర్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.నరేందర్, పి.రామకృష్ణ నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి ఎం.వెంకన్న ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బి.దేవారం బోధన్ డివిజన్ కార్యదర్శి డి.రాజేశ్వర్, నగర కార్యదర్శి ఎం.సుధాకర్, జిల్లా నాయకులు గంగాధర్, ముత్తెన్న, సాయన్న, మల్లేష్, సురేష్, కిషన్, సత్తెక్క, డి.కిషన్, రమేష్, మురళి మరియు వివిధ పార్టీల ప్రజాసంఘాల నాయకులు, కార్మికులు, రైతులు, రైతుకూలీలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్ నుంచి రోడ్డు మార్గం ఇవ్వండి

- **ఎంపీ అరవింద్‌ను కోరిన రైతులు**



ఎంపీకి వినతి పత్రాన్ని అందజేస్తున్న రైతులు

నవతెలంగాణ-ఆర్మూర్
రైల్వే స్టేషన్ నుంచి తమ భూములకు రోడ్డు మార్గం కావాలని ఆదివారం రాత్రి ఎంపీ ధర్మపురి అరవింద్‌ను రైతులు కోరారు. కోటార్మూర్ శివారులో ఏర్పాటు చేసిన రైల్వే స్టేషన్, రైల్వే లైన్ కారణంగా సుమారు 300 ఎకరాల భూములకు రోడ్డు మార్గం లేక అనేక సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్నామన్నారు. కోటార్మూర్, మామిడిపల్లి రైతులు తమకు రైల్వే స్టేషన్ నుంచి ఆర్మూర్ 7వ వార్డు నుంచి రోడ్డు, రైల్వే లెవెల్ క్రాసింగ్ ఏర్పాటు చేయాల్సిందిగా వేడుకున్నారు. తమ భూములకు రెండు వైపులా రైల్వే లైన్ మరొకవైపు నిజాంసాగర్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ఉండడం వలన తమ భూములకు వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని ఎంపీని కలిసి మొర పెట్టుకున్నారు. ఎంపీ అధికారులను పంపి తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో బిజెపి సీనియర్ నాయకుడు కోటపాటి నరసింహనాయుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.లింగ గౌడ్, రుక్మాజి, మామిడిపల్లి రైతులు వేంపల్లి పోశెట్టి, చిన్న రాజన్న లక్కారం పోశెట్టి, మల్యాల పోశెట్టి, దొనకంటి సాయిరెడ్డి, రమేష్‌రెడ్డి, నలంద స్కూల్ సాగర్, నాగేశ్వరరావు మేస్త్రి సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి జైలు శిక్ష

నవతెలంగాణ-బోధన్
బోధన్ పట్టణంలో మద్యం తాగి వాహనం నడిపిన బోధన్ కు చెందిన షేక్ జలాల్ కు, అలాగే బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లిలో బహిరంగంగా మద్యం సేవిస్తున్న మరో వ్యక్తికి పట్టుకుని సోమవారం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా ఇద్దరికి ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి శేషతల్పసాయి జైలు శిక్ష విధించాలని బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు. బహిరంగంగా మద్యం సేవించిన, మద్యంతాగి వాహనాలు నడిపిన వారిని పట్టుకుని కేసులు చేస్తామని సీఐ వెంకటనారాయణ హెచ్చరించారు.

ట్రైన్లో కిటికీ నుండి చైన్ చోరీ

నవతెలంగాణ-కంఠేశ్వర్
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలోగల బాసర్ నుండి హైదరాబాద్ వెళ్తున్న మార్గమధ్యలో గుర్తుతెలియని దుండగుడు మహిళ మెడలో రెండు తులాల బంగారు చైను ఎత్తుకెళ్లినట్లు రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ సాయిరెడ్డి సోమవారం తెలిపారు. కుమారి రెడ్డి రేణుక తన స్నేహితులతో కలసి హైదరాబాద్ నుండి బాసర టెంపుల్ కు వెళ్లారు. దర్శనం చేసికొని తిరిగి బాసర నుండి సాయంత్రం ఇంటర్ సిటీ ట్రెన్‌కు హైదరాబాద్ వెళ్తున్నారు. కిటికీ వద్ద పడుకోగా మార్గ మధ్యలో జానకంపేట రైల్వేస్టేషన్‌లో క్రాసింగ్ కొరకు ట్రెన్ ఆగింది. తిరిగి స్టార్ట్ అవగానే ప్లాట్ ఫామ్‌పైనుండి గుర్తు తెలియని వ్యక్తి వచ్చి కిటికీ లోంచి ఆమె మెడలో ఉన్న రెండు తులాల బంగారు చైన్ లాక్కొని వెళ్ళిపోయారు. పడుకున్న భాధితురాలు వెంటనే మేల్కొని చూసుకునే సరికి దొంగ కనిపించ లేదు. వెంటనే నిజామాబాద్ రైల్వేస్టేషన్ కు వచ్చి పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నారు. ఘటన స్థలానికి వెళ్లి అక్కడ ఉన్న రైల్వేస్టేషన్ స్టాఫ్‌ను ఇతరులను విచారించామన్నారు. ఈ సందర్భంగా రైల్వే ఎస్సై సాయి సాయి రెడ్డి మాట్లాడుతూ.. రైలులో ప్రయాణికులు బంగారు ఆభరణాలు ఉన్నప్పుడు కిటికి వద్ద కూర్చోవద్దని, ఒక వేళ కూర్చున్నా మెడలో ఒక కండువా కానీ చున్నీ కానీ బంగారం కనిపించకుండ మెడను కవర్ చేసుకోవాలన్నారు. ఫోన్ కూడా కిటికీ వద్ద మాట్లాడ వద్దన్నారు. ఎవరి వస్తువులు వారు వస్తువులు జాగ్రత్త గా చూసుకోవాలని ప్రజలకు సూచించారు.

మహేందర్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు

- **ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెంట అంజయ్య**



మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు

నవతెలంగాణ-కంఠేశ్వర్
కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పిఆర్‌టియు బలపరిచిన వంగ మహేందర్ రెడ్డి కి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని రాష్ట్ర అధ్యక్షులు పెంట అంజయ్య, అధ్యక్షులు మోతే సాయన్న తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇవ్వడంతో రాష్ట్ర శాఖ ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా ఆయన ఉపాధ్యాయులతో సమావేశమై ప్రతి ఒక్క ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుడు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వంగ మహేందర్ రెడ్డికి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర అధ్యక్షుడు వెంట అంజయ్య పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి రామచందర్ గైక్వాడ్, అటోలి భూషణ్, రాష్ట్ర కోశాధికారి సుశీల్ కుమార్, బైండ్ల శ్రీనివాస్, ఎస్ రాజు, సవిత, మమత, సౌందర్య, సంతోష్, ముకుంద్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
3
కామారెడ్డి
మంగళవారం | ఫిబ్రవరి 18, 2025 | www.navatelangana.com

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-తాడ్వాయి

గ్రామాల్లో గ్రాడ్యుయేట్ ఓటర్లు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి డాక్టర్ .నరేందర్ రెడ్డి గెలుపు కోసం ఆదరించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బ్రాహ్మణపల్లి, తాడ్వాయి, ఎండ్రీ యాల్, దేవయ్యపల్లి, బ్రహ్మజీ వాడి, నందివాడ గ్రామాల్లో, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గైని శివాజీ, సమన్వయ కమిటీ నాయకులు మద్ది మహేందర్ డ్డి, గ్రామ అధ్యక్షుడు మెట్టు రామచంద్రం, గ్రామ యూత్ అధ్యక్షులు, గుట్టకాడి రంజిత్ రెడ్డి, నారాయణరెడ్డి, యూత్ ఉపాధ్యక్షులు డి సంతోష్, గ్రాడ్యుయేట్ ఓటర్లు సాయిరాం గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులున్నారు.

మానవత్వం చాటుకున్న డ్రైవర్లు

- బాధితునికి ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని నల్లమడుగు గ్రామానికి చెందిన హయాజ్ బంధువుల దగ్గరికి వెళ్లి తిరిగి బైక్ పై వస్తుండగా బాన్సువాడ ప్రాంతంలో బుధవారం రోజు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ట్యాంకర్ డ్రైవర్ గా పని చేస్తున్నటువంటి ఆయాజ్ నిరుపేద కుటుంబం కావడంతో, ఘట్‌కేసర్ హెచ్‌పీసీఎల్ డ్రైవర్స్, నల్లమడుగు ట్యాంకర్ డ్రైవర్లుగా పనిచేస్తున్నటువంటి యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చందా వసూలు చేసి 6 వేల రూపాయలు బాధితునికి అందజేశారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

వసతిగృహంలో ఆరోగ్య శిబిరం



విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-రాజంపేట్(భిక్కనూర్)

రాజంపేట మండలంలోని కేజీబీవి బాలికల వసతి గృహంలో సోమవారం ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ అధికారి విజయ మహాలక్ష్మి 224 మంది బాలికల వైద్య పరీక్షలు నిర్వహించి 67 మంది విద్యార్థులకు మందులు అందజేశారు. అనంతరం ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రధానోపాధ్యాయురాలు శ్రీ వాణి , హెల్త్ సూపర్వైజర్ మంజూర్, నాగలక్ష్మి, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

గర్భిణులు వైద్యుల సూచనలు పాటించాలి



గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నవతెలంగాణ-భిక్కనూర్

గర్భిణులు వైద్యుల సూచనలు సలహాలు పాటించాలని వైద్యాధికారి దివ్య తెలిపారు. సోమవారం పట్టణ కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు చేసుకోవాలని, పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ వెంకటరమణ, హెల్త్ సూపర్వైజర్లు, స్టాఫ్ నర్స్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

విద్యార్థుల సామర్థ్యం పరిశీలన



విద్యార్థుల మార్కులను పరిశీలిస్తున్న వెరిఫికేషన్ టీం

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలో శెట్పల్లి ఉన్నత పాఠశాలకు పదవ తరగతి ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ టీం వేణుగోపాల్ ఆధ్వర్యంలో సోమవారం పదో తరగతి విద్యార్థులు సామర్థ్యాన్ని పరిశీలించారు. ఇందులో భాగంగా పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను వారు సాధించిన మార్కులను ఎఫ్ ఏ వన్ 1 ఎఫ్ ఏ 2, ఎఫ్ ఏ 3 ఎఫ్ ఏ 4 సంబంధించినటువంటి పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అలాగే విద్యార్థులు చేసిన ప్రాజెక్టు వర్క్‌లను విద్యార్థుల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శెట్పల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసుధ, టీం సభ్యులు సాయిలు, నారాయణ అలాగే పాఠశాల ఉపాధ్యాయ బృందం, సి ఆర్ పి రాజు పాల్గొన్నారు.

వార్షిక పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



విద్యార్థులతో మాట్లాడుతున్న కామారెడ్డి కలెక్టర్ అశీష్ సాంగ్వాన్

నవతెలంగాణ-రాజంపేట్(భిక్కనూర్)

పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కణబరచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం రాజంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించి పదవ తరగతి విద్యార్థులు చదువును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే వార్షిక పరీక్షలో 100 శాతం ఉత్తర్ణత సాధించాలని అన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాన్ని శ్రద్ధగా విని అర్థం చేసుకోవాలని, అర్థంకాని విషయాలను అడిగి తెలుసుకోవాలన్నారు. పరీక్ష సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా శ్రద్ధతో చదవాలని చదువులో వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో తెలుసుకొని సంబంధిత టీచర్ పర్యవేక్షణలో ప్రత్యేకంగా తరగతులు నిర్వహించాలని, గత సంవత్సరం 92 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని, ఈ సంవత్సరం 100 శాతం సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. మాథ్స్ టీచరుగా కలెక్టర్ బోర్డుపై స్వయంగా లెక్క రాస్తూ విద్యార్థులచే లెక్కలకు సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు మరింత దీక్షతో చదివితే మంచి స్థానంలో రాణిస్తారన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వారి పురోగతికి టీచర్లు కృషి చేస్తున్నారని హెడ్ మాస్టర్ ఈశ్వరయ్య తెలిపారు. విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను కలెక్టర్ అందించి ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి రాజు, మండల విద్యా శాఖాధికారి పూర్ణచందర్, తహసీల్దార్ అనీల్, ఇన్చార్జి ఎంపీడీఓ రఘురాం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుల అధ్యాపకుల గొంతుకనవుతా

- కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై.అశోక్ కుమార్
- 30 సంవత్సరాలుగా ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతున్న



మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-కామారెడ్డి

ఉపాధ్యాయ నియోజక వర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యమ నేపథ్యంతో పాటు ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై స్పష్టమైన అవగాహన అనుభవం కలిగిన నాయకుడు వై.అశోక్ కుమార్‌ను ఎమ్మెల్సీగా గెలిపించుకోవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై, అధ్యాపకులపై ఉందని టిఎస్ యూటిఎఫ్, టిపిటిఎఫ్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం కామారెడ్డి ప్రెస్ క్లబ్‌లో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉద్యమాలతో సంబంధం లేని వారు ఎన్నికల సమయంలో డబ్బు సంచులతో వక్రమార్గాలతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి చూస్తున్నారని ,రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రైవేటు విద్యాసంస్థలు యజమానులు ప్రయత్నం చేస్తున్నారని, వీరి పట్ల ఉపాధ్యాయులు అప్రమత్తతతో ఉండాలని, విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలకోసం నిరంతరం పోరాటాలు చేస్తూ నిజాయితీ నిబద్ధతకు మారు పేరుగా నిలిచిన వై అశోక్ కుమార్ కు యూనియన్లు,జండాలు, ఎజెండాలకు అతీతంగా ఆత్మ ప్రభోధానుసారం ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా అశోక్‌ను గెలిపించాలని కోరారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి వై.అశోక్ కుమార్ మాట్లాడుతూ తాను 30 సంవత్సరాలుగా ఉపాధ్యాయుల కోసం ఆలోచిస్తూ వారి కోసమే పోరాడుతున్నానని, సీపీ ఎస్ రద్దు చేయించి ఓ పి ఎస్ పునరుద్ధరణ చేయిస్తామని, 317 జీ ఓ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, కే జీ బి వి ఉపాధ్యాయులకు సమ్మె కాలపు వేతనం ఇప్పిస్తానని వారికి కనీస వేతన అమలు చేయిస్తామని, పెండింగ్ లో ఉన్న నాలుగు వేల కోట్ల బకాయిలు, పదవి విరమణ పొందిన వారికి పెన్షనరీ బెనిఫిట్స్, మంచి ఫిట్మెంట్ తో పి ఆర్సీ ఇప్పించడానికి కృషి చేస్తానని తెలిపారు.

ఈ ప్రెస్ మీట్ లో టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్, ఎస్సీ ఎస్టీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొంగల్ వెంకట్, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం, ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ రెడ్డి, టీపీటీఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు నళిని దేవి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంగయ్య, టి ఎస్ యు టి ఎఫ్ ప్రధాన కార్యదర్శి ఏ. సాయిలు, బహుజన విద్యార్థి సంఘ నాయకులు విట్టల్ , సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ , ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. అరుణ్ కుమార్, సీనియర్ ఫెడరేషన్ నాయకులు శ్రీనివాస్ దితరులు పాల్గొన్నారు.

తాడ్వాయిలో భగవద్గీతల పంపిణీ

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలో భగవద్గీత పుస్తకాలను సోమవారం పంపిణీ చేశారు. గీతా పఠనంతో జీవితంలో అవసరమైన సలహాలు తెలుస్తాయని దీనితో యువత సన్మార్గం వైపు మరలుతారని అందుకే తాను అందజేసినట్టు రామోజీ సిద్ధిరాములు తెలిపారు. కార్యక్రమంలో డి, సంజీవరెడ్డి,గీతా పాఠకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సామిల్ అండ్ టింబర్ డిపో మర్చంట్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-కామారెడ్డి

సామిల్ అండ్ టింబర్ మర్చంట్ వెల్ఫేర్ అసోసియేషన్ కామారెడ్డి జిల్లా కార్యవర్గం సమావేశం జిల్లా కేంద్రంలో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడిగా పోతరాజు వెంకటేష్ పెరిక రెండోసారి ఎన్నికయ్యారు , ఉపాధ్యక్షుడిగా బెజ్జంకి రజనీకాంత్, ప్రధాన కార్యదర్శిగా ఎండి వాజిద్, కోశాధికారిగా తమీం అహ్మద్‌ను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల అధికారులుగా ఆజాం ఖాన్, మోహన్ రెడ్డి, శ్రీధర్, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పార్వతీ పరమేశ్వరుల పల్లకి సేవ ఊరేగింపు

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలో శివ స్వాములు పార్వతి పరమేశ్వరుల పల్లకి సేవ సోమవారం వీధుల గుండా ఊరేగించారు. మండలంలోని ఆయా గ్రామాలలో పల్లకిని వీధుల ఉదయం 7 గంటల నుంచి 12 గంటల వరకు ఊరేగించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండారు సంజీవులు శివ, కాసెట్టి రాముల శివ, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు మేకల రాజు, గ్రామస్తులు, శివ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

గడ్డి మందు తాగి యువకుడు ఆత్మహత్య



నవతెలంగాణ-రాజంపేట్ (భిక్కనూర్)

రాజంపేట్ మండలంలోని తలమడ్ల గ్రామంలో యువకుడు గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సాయికుమార్ (18) శనివారం గడ్డి మందు తాగి ఇంటికి వచ్చాడు. నోటి నుండి నురుగు రావడం గమనించిన కుటుంబీకులు వివరాలు అడగగా గడ్డి మందు తాగినట్టు సాయికుమార్ తెలిపారు. కుటుంబీకులు చికిత్స నిమిత్తం కామారెడ్డి ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో ఎల్లారెడ్డిపేటలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం సాయికుమార్ మరణించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై పుష్పరాజ్ తెలిపారు. కాగా మృతుడు సాయికుమార్ చదువుకోవాలని తల్లిదండ్రులు చెప్పడంతో మనస్థాపం చెంది గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబీకులు తెలిపారు.

మస్జిద్‌ల వద్ద సౌకర్యాలు కల్పించాలి



నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణంలోని మసీదుల వద్ద రంజాన్ పండుగను పురస్కరించుకొని సౌకర్యాలను కల్పించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఇసాక్ షేరు ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే రంజాన్ పండుగ సందర్భంగా కామారెడ్డి పట్టణంలో గల మస్జిద్ ల వద్ద మున్సిపల్ నుండి లైటింగ్, గ్రీన్ మ్యాట్లు, తాగునీటిని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రెసిడెంట్ గుడుగుల శ్రీనివాస్, మహమ్మద్ అతీక్, ముజాహిద్, అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణోత్సవం

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని బొంపల్లి అంబరీష్ ని గుట్టపైన సోమవారం భక్తిశ్రద్ధలతో విగ్రహాలను ప్రతిష్టించారు. శివపార్వతుల కళ్యాణోత్సవం నిర్వహించారు. అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సంగెం రాజిరెడ్డి, కమిటీ సభ్యులు పూజరులు జంగం శివకుమార్, ప్రవీణ్, పురోహితులు రమేష్ జోషి, వేద పండితులు శ్యాంప్రసాద్ శర్మ, జగిత్యాల అంగడి మఠం వేదపండితులు భువనేశ్వర్, రాఘవేంద్ర శర్మ, సాయి, విజయ్ శర్మ భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐసీ బీమా ప్రొసీడింగ్ కాపీ అందజేత



ఎస్ఐసీ బీమా ప్రొసీడింగ్ కాపీ అందజేస్తున్న ఎల్ఐసి విస్తార్ణాధికారి

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని తుక్కోజువాడి గ్రామానికి చెందిన వడ్ల సాయిలు ఎల్ఐసి లో పాలసీ చేసి మృతి చెందగా, నామిని భార్య వడ్ల మంజులకు సోమవారం ఎల్ఐసి అధికారులు రూ రెండు లక్షల విలువగల ప్రొసీడింగ్ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా ఎల్ఐసి విస్తార్ణాధికారి వీరేశలింగం మాట్లాడుతూ.. నామినీకి తక్షణమే రూ రెండు లక్షలు, ప్రతి సంవత్సరం రూ 20,000, పాలసీ పూర్తి రోజు మెచ్యూరిటీ డబ్బులను నామినీకి అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎల్ఐసి అడ్వైజర్ సిహెచ్ గంగరాజు, మాజీ సర్పంచ్ రాజమణి పీరయ్య, ఉప్ప సర్పంచ్ సంగారం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ



విద్యార్థులకు పరీక్ష అట్టలు అందజేత

నవతెలంగాణ-పిట్లం

మండలంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష అట్టలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పదవ తరగతి కామన్ వార్షిక పరీక్షలలో ఎటువంటి భయాందోళనలకు గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దేవి సింగ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు కాశిరెడ్డి, జోన్ చైర్మన్ కిషన్, కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి బాలు, సభ్యులు రాజ్ కుమార్, బెజుగం చంద్రశేఖర్, ఉపాధ్యాయులు ప్రమోద్, సంతోష్ రెడ్డి, రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నిజాంసాగర్/మహ్మద్‌నగర్/భిక్కనూర్

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. పార్టీ కార్యాలయాల్లో కేక్ కట్ చేసి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

మహ్మద్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే, ఉమ్మడి జిల్లాల మాజీ జెడ్పీ చైర్మన్ ధఫెదర్ రాజుతో కలిసి కేక్ కట్ చేసి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని స్థాపించి తెలంగాణకు బంగారు బాట వేశారని అన్నారు. అనంతరం మొక్కలను నాటారు. కార్యక్రమంలో గున్కులు సొసైటీ చైర్మన్ వాజిత్ అలీ, మండల అధ్యక్షులు సాదుల సత్యనారాయణ, సోషల్ మీడియా కన్వీనర్ సాయ గౌడ్, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూర్ : పట్టణ కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వేణు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాజమౌళి, మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నిజాంసాగర్: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నాగిరెడ్డిపేట్: మొక్క నాటుతున్న బీఆర్ఎస్ నాయకులు

నిజాంసాగర్ : గత పది ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని మాజీ ఎంపీపీ జ్యోతి దుర్గారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రేణులతో కలిసి దుర్గారెడ్డి కేక్ కట్ చేసి మాజీ సీఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అచ్చంపేట సొసైటీ చైర్మన్ నరసింహారెడ్డి, మల్లు సొసైటీ చైర్మన్ కళ్యాణి, విఠల్‌రెడ్డి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్నూర్ : మండలంలోని మేనూరు గ్రామంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వై.గోవింద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, వ్యవసాయ రైతులు, పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట్ : మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య, ప్రధాన కార్యదర్శి మంగలి యాదగిరి, యువ నాయకుడు వంశీ గౌడ్, హనుమంత్‌రెడ్డి, దుర్గారెడ్డి, సంతోష్‌గౌడ్, నరేష్, కాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్‌లో...

లింగంపేట్ : లింగంపేట్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ శ్రేణులు కార్యకర్తలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దివిటి రమేష్, మాజీ ఎంపీపీ ముదాం సాయిలు, మాజీ సర్పంచులు నరసింహులు, వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి : కెసిఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదని రాష్ట్రంలో ఆయన చేసిన అభివృద్ధి పనులే ఉన్నాయని మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పులగం సాయి రెడ్డి అన్నారు. మండలంలోని చందాపూర్ గ్రామంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నల్లవెల్లి కపిల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ముధం నరసింహులు, మంగారెడ్డి, యూత్ అధ్యక్షులు, రమేష్ రావు, రాజేశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజిరెడ్డి, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి (లింగంపేట్):

ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే సురేందర్ కేక్ కట్ చేసి కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్‌లు పంపిణీ చేశారు. సంక్షేమ పథకాలు అమలులో దేశంలోనే తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపారని అన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ...

సదాశివనగర్ : కేసీఆర్ జన్మదిన సందర్భంగా సదశివానగర్ మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు గడిల భాస్కర్, బద్దం శ్రీనివాస్ రెడ్డి ,బుచ్చయ్య, సాయ గౌడ్, రాంరెడ్డి, అల్తాఫ్, నర్సింలు, ఉమర్, పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

రామారెడ్డి : మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేసిఆర్ పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. కస్తూర్బా గురుకుల పాఠశాలలో విద్యార్థులకు స్వీట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సలావత్ బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి, బీ ఆర్ ఎస్ నాయకులు పడిగల శ్రీనివాస్, గర్గుల రాజా గౌడ్ పాల్గొన్నారు.

క్వింటా పసుపునకు రూ.17వేలు మద్దతు ధర కల్పించాలి

- పసుపు రైతుల రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-ఆర్మూర్

పసుపు పంటకు క్వింటాలుకు 17వేల రూపాయల మద్దతు ధర కల్పించాలని కోరుతూ సోమవారం పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద పసుపు రైతులు రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళారులు సిండికేట్ గా ఏర్పడి రైతులను మోసం చేస్తున్నారని వారు ఆరోపించారు. దళారులు లేకుండా చేసి పసుపు పంటకు మద్దతు ధర కల్పించాలని కోరారు. పసుపు పంటకు పెట్టుబడి ఖర్చులు ఎక్కువగా ఉన్నాయన్నారు. మద్దతు ధర కల్పించి ఆదుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పసుపు రైతులు వినోద్ రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.


రిలే నిరాహార దీక్షలో మాట్లాడుతున్న రైతులు

ఎమ్మెల్యేను సన్మానించిన సింగిల్ విండో చైర్మన్లు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని నిజామాబాద్ రూరల్‌లోని పలు మండలాల సింగిల్ విండో చైర్మన్లు శాలువాతో సన్మానిస్తూ పూల బొకేలు అందజేసినట్టు కొలి ప్యాక్ సింగిల్ విండో చైర్మన్ నాగుల శ్రీనివాస్ తెలిపారు. ఇటీవల సింగిల్ విండో చైర్మన్ల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం ఇంకా ఆరు నెలలు పదవి కాలం పెంచడంతో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశామన్నారు. కార్యక్రమంలో అర్గుల్ సింగిల్ విండో చైర్మన్ గంగారెడ్డి, బ్రాహ్మణపల్లి సింగిల్ విండో చైర్మన్ కట్ పెల్లి నర్సారెడ్డి, నిజాంబాద్ రూరల్ మండలాల సింగిల్ విండో చైర్మన్లు పాల్గొన్నారు.


సన్మానించిన విండో చైర్మన్‌లు

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్ర శివారులో గల ఊర చెరువులో సోమవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించినట్టు ఎస్ఐ వి.రజినీకాంత్ తెలిపారు. మృతుని ముఖం గుర్తుపట్టలేని విధంగా ఉందని అన్నారు. వయస్సు సుమారు 35 సంవత్సరాలలోపు ఉందన్నారు. తెలుపు, బూడిద రంగు కలిసిన చొక్కా, గోధుమ కలరు ప్యాంటు ధరించి ఉన్నట్లు పేర్కొన్నారు. ముఖం ఛాయలు నలుపు రంగు, పిల్లి గడ్డం వుందని, ఎత్తు అందాద 5.'6' ఉండొచ్చని పేర్కొన్నారు. ఈ ఆనవాళ్ల ఆధారంగా శవాన్ని ఎవరైనా గుర్తుపట్టినట్లయితే ఈ కింద తెలిపిన 8712659859, 8712659863, 9951338132 ఫోన్ నంబర్లకు వెంటనే సమాచారంను అందించాలని సూచించారు. సమాచారం అందిన వెంటనే బాధిత కుటుంబసభ్యులకు మృతదేహాన్ని అప్పగించడం జరుగుతుందన్నారు..

సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- ఇంటిగ్రేడ్ పాఠశాలకు స్థల పరిశీలన

నవతెలంగాణ-మెండోర

ఇంటిగ్రేటెడ్ సమీకృత రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, వసతి గృహ సముదాయం కోసం మెండోర మండలం పోచంపాడ్ లోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు చెందిన స్థలాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం పరిశీలించారు. స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఈ ప్రాంతాన్ని సందర్శించిన జిల్లా పాలనాధికారి, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి అనువైన పరిస్థితులు, అనుకూల వాతావరణం తదితర అంశాలను పరిశీలించారు. 25 ఎకరాల స్థలం అవసరం ఉన్నందున, సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపాలని మెండోర తహసీల్దార్ సి.సంతోష్ రెడ్డిని ఆదేశించారు. కలెక్టర్ తో ఆర్ఐ వేణుగోపాల్ , సర్వేయర్ మమత , సంబంధిత అధికారులు ఉన్నారు.

తహసీల్దార్‌పై స్థానికులు అసహనం

జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా మండలానికి రావడంతో అక్కడ ఏదైనా లోటు పాట్లు జరిగి కలెక్టర్ రెవెన్యూ అధికారులపై మండిపడితే వారి లొసుగులు ఏవైనా బయటపడతాయేమోనని స్థానిక విలేకరులరులకు రెవెన్యూ అధికారులు సమాచారం ఇవ్వలేదని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

బస్సు తప్ప గ్యారంటీల జాడలేదు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలలో బస్సు తప్ప మిగతా గ్యారంటీల జాడలేదని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి జెపి గంగాధర్ పేర్కొన్నారు. సోమవారం డిచ్ పల్లి మండల కేంద్రంలో ఈ నెల 20న చేపట్టే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి జెపి గంగాధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడిచిన బస్సు తప్ప మిగతా గ్యారంటీల విషయం విస్మరించిదన్నారు. బీడీ కార్మికుల చేయూత పథకంలో భాగంగా నాలుగు వేల 16 రూపాయలు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, వికలాంగుల వితంతువులకు ఒంటరి మహిళ పెన్షన్లు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పోస్టర్ల ఆవిష్కరణలో పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఎం సుప్రియ, రాజు, గంగాధర్, సాయిలు, లలిత, గంగన్న తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్లను ఆవిష్కరించిన పలువురు

హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన

- పాల్గొన్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి


విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్

యువత దైవభక్తి కలిగి ఉండాలని బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఎడపల్లి గ్రామ ఇబ్రహీంపూర్ శివారులో రైతులు హనుమాన్ మందిరాన్ని నిర్మాణ పనులు చేపట్టారు. నాలుగు రోజుల నుండి ఆలయం వద్ద ఎడపల్లి గ్రామ యువకులు, మహిళలు, భక్తులు ప్రత్యేక పూజలు కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఊరేగింపు అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సోమవారం హనుమాన్ విగ్రహాన్ని ప్రతిష్టించారు. తాజా మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు రజిత ఎల్లయ్య యాదవ్ దంపతులు. హనుమాన్ మందిరానికి 11,500 రూపాయలను విరాళంగా అందజేశారు. రైతులు, గ్రామంలోని యువకులు సైతం హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపనకు చేయుత అందించారు. కార్యక్రమంలో తాజా మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు రజిత ఎల్లయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, మాజీ సర్పంచ్ శంకర్ నాయుడు, రైతులు నాయుడు పోతన్న, బంజకామప్ప, కటకం పెద్ద సాయిలు, మచ్ కురి గంగాధర్, ఇబ్రహీంపూర్ శివారు రైతులు పాల్గొన్నారు.

నరేందర్‌రెడ్డిని గెలిపించేలా కార్యకర్తలు కృషి చేయాలి

- జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-మోపాల్

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి అధ్యక్షతన సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే జాబ్ క్యాలెండర్ వేసి నిరుద్యోగ యువత గురించి ఆలోచిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్లే రాష్ట్రం అధోగతి పాలు అయిందని, గత ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అప్పుల కుప్పలా మార్చారని, దోచుకోవడం దాచుకోవడం వల్లనే రాష్ట్ర పరిస్థితి దిగజారిపోయిందని ఆయన దుయ్యట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నాయని విమర్శించారు. అందుకే ఈఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిని ఎన్నికల్లో నిలుపలేదని, ఇప్పటికైనా యువత ఆలోచించాలని తెలిపారు. ఈ పట్టభద్రుల ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన తెలిపారు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణకు బిజెపితో ఒరిగిందేమీ లేదని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆలస్యం కావడానికి బిజెపి ప్రధాన కారణమని అన్నారు పట్టణం, గ్రామాల్లో యువత, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి గురించి తెలియజేస్తూ కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసే విధంగా గ్రామీణ జిల్లా కాంగ్రెస్ నాయకులు నిరంతరం కృషి చేయాలని ఆయన తెలిపారు. ఇంత ఆర్థిక సంక్షోభంలో ఉన్నా కూడా ఉద్యోగులందరికీ ఒకటో తారీకున వేతనాలు అందిస్తూ, నిరుద్యోగులకు నిరంతరం జాబ్ నోటిఫికేషన్ ఇస్తూ కాంగ్రెస్ సర్కార్ ముందుకెళ్తదని ఆయన తెలిపారు కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్, ఏనుగు రవీందర్ రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జ్ వినయ్ రెడ్డి, గుడుగు గంగాధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, సూర్య రెడ్డి, సాయి రెడ్డి పాల్గొన్నారు.

సిరి లేఖలు పుస్తకాన్ని రాయడం అభినందనీయం

- డిఈవో అశోక్

నవతెలంగాణ-మోపాల్

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిర్పూర్ విద్యార్థులు రచించిన లేఖలు సంకలనం సిరిలేఖలు పుస్తకాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్ అభినందనలు తెలిపారు. సోమవారం ఈ పుస్తకానికి ముందు మాటను అభినందన పూర్వకంగా డిఇవో పుస్తక సంపాదకులు డాక్టర్ల నరేష్ రావుకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులకు డిఈవో ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సిరి లేఖలు పుస్తకం త్వరలో విడుదల కానున్నది



వాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్ ప్రారంభం


వాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్ ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్ ఇంజనీర్

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని మంచిప్ప శివారులోని సబ్ స్టేషన్‌లో సోమవారం వోల్టేజ్ సమస్యను తీర్చడానికి వ్యాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్ ను సూపరింటెండెంట్ ఇంజనీర్ రవీందర్ ప్రారంభించారు. గతంలో రెండు ఫీజర్ కలపి ఉండేవని, ప్రస్తుతం కొత్తది ఏర్పాటు చేయడంతో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతర విద్యుత్‌కు ఇబ్బంది ఉండదని తెలిపారు. కార్యక్రమంలో డి ఇ టెక్నికల్ రమేష్, ఆపరేషన్ డీఇ ఉత్తమ్ జాడే, ఏడిఈ రెంజర్ల బాలేష్ కుమార్, ఏఈ నాగ శర్వాణి, లైనింగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ,మహిపాల్, విద్యుత్ సిబ్బంది మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు

బొమ్మలు అమ్ముకునే వ్యక్తినుండి రూ.40వేలు నిలువు దోపిడీ

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలో బొమ్మలు అమ్ముకుని జీవించే వ్యక్తిని కల్లుతాగించి నిలువు దోపిడిచేసిన ఘటన బోధన్ లో జరిగింది. ఘటనపై కేసు నమోదుచేసిన బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ దోపిడికి పాల్పడిన బోధన్ పట్టణానికి చెందిన ముగ్గురు వ్యక్తులను పట్టుకుని అరెస్టు చేశారు. సీఐ వెంకటనారాయణ తెలిపిన వివరాల ప్రకారం గత 15 రోజుల క్రితం రాజస్థాన్ కు చెందిన బచ్చుసింఘ్ బాగ్రియా వ్యక్తి బ్రతుకుదెరువు కోసం బొమ్మలు అమ్ముకోడానికి కుటుంబ సమేతంగా వచ్చాడు. ఈ క్రమంలో బాధిత వ్యక్తి తన దగ్గర గల 40,000 రూపాయలను శక్కర్ నగర్ చౌరస్తాలో గల బ్యాంకులో డిపాజిట్ చేయడానికి వెళ్ళాడు. బ్యాంకు మూసివేసి ఉండడంతో తిరిగి వస్తున్న క్రమంలో సాథ్ పూల్ దగ్గరలోని కల్లుబట్టి వద్దకు రాగానే అక్కడ ముగ్గురు వ్యక్తులు బాధితుడితో మాటలు కలిపి కల్లుబట్టిలోకి తీసుకెళ్లారు. నిందితులు కల్లు తాగిన తర్వాత బాధితుడిని కల్లు బట్టి వెనకకు తీసుకెళ్లి దాడిచేశారు. అంతేకాకుండా బాధితుడిని చంపుతామని బెదిరించి ఆయన వద్ద గల డబ్బులను లాక్కొని నిలువు దోపిడికి పాల్పడ్డారు. ఈ ఘటనపై బాధితుడు ఆదివారం పట్టణ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా దోపిడి కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు సీఐ వెంకటనారాయణ తెలిపారు. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం బోధన్ కొత్త బస్ స్టాండ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న శేక్ మహ్మద్, శేక్ వసీం, సయ్యద్ సజ్జద్, ముగ్గురు వ్యక్తులను పట్టుకొని విచారించగ తామే ఆ నేరము చేసినట్లు అంగీకరించారని తెలిపారు. వారి వద్ద నుండి 10,500 ల రూపాయలను స్వాధీనం చేసుకుని వారిని రిమాండుకు పంపినట్లు తెలిపారు.

శిక్షణ తరగతులు ప్రారంభం



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-పిట్లం

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పట్టణంలోని సోనియమ్మ కుటీరంలో యువ క్రాంతి బునియాద్ మూడు రోజుల శిక్షణ శిబిరాన్ని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించినట్లు జుక్కల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఇమ్రోజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు యువత కీలకం కానున్న నేపథ్యంలో యువజన సంఘాల పటిష్టతకు రాహుల్ గాంధీ సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జాతీయ నాయకులతో మూడు రోజుల శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి , బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షులు మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామానికి సహకరించాలి

నవతెలంగాణ-భిక్కనూర్

స్వచ్ఛ గ్రామానికి ప్రజలు సహకరించాలని ఎంపీడీవో రాజ్ కిరణ్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని జంగంపల్లి, రామేశ్వర్‌పల్లి, ఇసన్నపల్లి, పెద్ద మల్లారెడ్డి, ర్యాగట్లపల్లి, కంచర్ల ఆయా గ్రామాల్లో పారిశుధ్య పనులు గ్రామపంచాయతీ సిబ్బంది చేత పంచాయతీ కార్యదర్శులు చేపట్టారు. గ్రామాలలో చెత్తాచెదారం లేకుండా చూడాలని, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి సమస్యలు లేకుండా చూడాలని ఎంపీడీవో కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-రాజంపేట్ (భిక్కనూర్)

రాజంపేట్ మండలంలోని తలమడ్ల గ్రామంలో హైదరాబాద్ పట్టణానికి చెందిన ఓ ప్రయివేటు ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్ష నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామక్రిష్ణ, మల్లారెడ్డి హాస్పిటల్ వైద్యులు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

బట్టాపూర్‌లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం


మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని బట్టాపూర్ గ్రామంలో సోమవారం స్థానిక యువకులు క్రికెట్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేయగా , గ్రామానికి చెందిన మూడ్ దయానంద్ టోర్నీని ప్రారంభించారు. క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనే జట్లు ఆధార్ కార్డుతో పాటు వెయ్యి రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించి పాల్గొనవచ్చని తెలిపారు. గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతిగా పదివేలు, ద్వితీయ బహుమతిగా 5 వేలు, అందిస్తారని అన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు నరేంధర్ యాదవ్ 8185035654 నంబర్ ను గాని, అజీమ్, పవన్ గౌడ్ లను నేరుగా గాని సంప్రదించవచ్చని తెలిపారు.

11కేవీ అదనపు బ్రేకర్లు ప్రారంభం

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని జన్నే పల్లి నుండి కమలాపూర్ లను కలుపుతూ నిర్మించిన 33 కెవి ఇంటర్ లింకింగ్ లైన్, నాలేశ్వర్, నిజాంపూర్ సబ్ స్టేషన్‌లలో నిజామాబాద్ ఇంజనీర్ ఆపరేషన్ రవీందర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుమారు 40 లక్షల వ్యయంతో 33 కెవి ఇంటర్ లింకింగ్ లైన్ 17లక్షల వ్యయంతో రెండు అదనపు 11 కేవీ బ్రేకర్లను ప్రారంభించామని అన్నారు. భవిష్యత్తులో ప్రజలకు విద్యుత్ సమస్యలు రాకుండా ఉండేందుకే విద్యుత్ శాఖ కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో డిఈ శ్రీనివాసరావు, ఏడిఈ ప్రశాంత్ రెడ్డి, ఏఈ శ్రీనివాస్, ట్రాన్స్కో సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ సక్రమంగా ఉండాలి

- కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రభుత్వ పాఠశాలల బడి పిల్లలకు నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమం క్రింద జిల్లాలో ఇప్పటికే 3580 మంది విద్యార్థులకు కంటి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఆయా పిల్లలకు మరోసారి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన కళ్ల జోళ్ళు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, టెక్రియాల్ కే.జీ.బీ.వి. పాఠశాల విద్యార్థినులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కామారెడ్డి లో 200 మంది, బాన్సువాడ ఏరియా ఆసుపత్రి లో 150 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆసుపత్రిలోని సిబ్బంది, డాక్టర్ల హాజరు రిజిస్టర్ లను, బయో మెట్రిక్ అటెండెన్స్ లను కలెక్టర్ పరిశీలించారు. డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించాలని, విధులకు సకాలంలో హాజరై హాజరు రిజిస్టర్ లో సంతకాలు చేయాలని తెలిపారు. అనంతరం మెన్స్ వార్డ్, డయాలసిస్ , ఐ.సి.యు., కంటి శస్త్ర చికిత్సల గదులను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలోని రోగులతో మాట్లాడి ఆరోగ్యం ఎలా వుంది, ఎప్పుడు చేరారు, వైద్య సదుపాయాలు ఎలా వున్నాయి అని అడిగి తెలుసుకున్నారు. రోజువారీ చెత్తను మున్సిపల్ వాహనంలో తరలించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ఫరీదా బేగం ను ఆదేశించారు. ఆసుపత్రిలో నీటి కోసం సంపు ను పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని, గార్బేజ్ నిల్వ లను ప్రతీ రోజు తీసుకవెళ్లేవిధంగా ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీషనర్ కు సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్ర శేఖర్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా.వెంకట్, ఆసుపత్రి డాక్టర్లు రాంసింగ్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

వార్షిక పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించాలి: కలెక్టర్

రాజంపేట(భిక్కనూర్): పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం రాజంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించి పదవ తరగతి విద్యార్థులు చదువును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే వార్షిక పరీక్షలో 100శాతం ఉత్తర్ణత సాధించాలని అన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాన్ని శ్రద్ధగా విని అర్థం చేసుకోవాలని, అర్థంకాని విషయాలను అడిగి తెలుసుకోవాలన్నారు. పరీక్ష సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా శ్రద్ధతో చదవాలని చదువులో వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివించాలని ఉపాధ్యాయులకు సూచించారు . ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో తెలుసుకొని సంబంధిత టీచర్ పర్యవేక్షణలో ప్రత్యేకంగా తరగతులు నిర్వహించాలని, గత సంవత్సరం 92 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని, ఈ సంవత్సరం 100శాతం సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. మాథ్స్ టీచరుగా కలెక్టర్ బోర్డుపై స్వయంగా లెక్క రాస్తూ విద్యార్థులచే లెక్కలకు సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు మరింత దీక్షతో చదివితే మంచి స్థానంలో రాణిస్తారన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వారి పురోగతికి టీచర్లు కృషి చేస్తున్నారని హెడ్ మాస్టర్ ఈశ్వరయ్య తెలిపారు. విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను కలెక్టర్ అందించి ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి రాజు, మండల విద్యా శాఖాధికారి పూర్ణచందర్, తహసీల్దార్ అనీల్, ఇన్చార్జి ఎంపీడీఓ రఘురాం, ఉపాధ్యాయులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
నిజామాబాద్-కామారెడ్డి
మంగళవారం | ఫిబ్రవరి 18, 2025 | www.navatelangana.com

భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- మీడియా సమావేశంలో బాధితుల ఆవేదన

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తమ భూమిని కబ్జా చేసి బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు. ఈ మేరకు నిజామాబాద్ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులు రమేష్, గజ్జల గంగమణిలు మాట్లాడారు. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలంలోని వీరన్న గుట్ట గ్రామ శివారులో 1292సర్వేనెంబర్ లో గల తమ 11 గుంటల భూమిని గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి కబ్జా చేశారని వారు ఆరోపించారు. భూమిని కబ్జా చేసుకోవడమే కాకుండా కంచె వేసుకున్నారని, దీనిపై ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. తనకు రాజకీయ అండదండలు ఉన్నాయని, ఎక్కడికి వెళ్లినా నన్నెవరూ ఏం చేయలేరని అంటున్నారని వాపోయారు. తమకు ఆయన నుండి ప్రాణహాని ఉందని, ఉన్నతాధికారులు చొరవ తీసుకొని శ్రీనివాస్ రెడ్డిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

కలెక్టర్‌ను కలిసిన సాధన ఎన్జీవో బృందం

నవతెలంగాణ-నవీపేట్



సాధన ఎన్జీవో ఆధ్వర్యంలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ ప్రాజెక్టులో భాగంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును సోమవారం కలిశారు. ఈ సందర్భంగా క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. అనంతరం డిపిఓ, డిడబ్ల్యూఓ, డిఈఓ అధికారులను కలిసి సుప్రీంకోర్టులో పిల్లలపై వెలువడిన చట్టాల విధివిధానాల గురించి చర్చించారు. బాల్యవివాహాలు, బాల కార్మికులు, బాలల అక్రమ రవాణా అలాగే బాలలపై జరుగుతున్న హింస నిర్మూలన కొరకు మండల జిల్లా స్థాయిలో అవగాహన జరుగుతున్న విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ మధుసూదన్, మండల కమ్యూనిటీ సోషల్ మొబలైజర్ లో చరణ్ సింగ్, సాయి చరణ్ గౌడ్, నిరీక్షణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- కేక్ కట్‌చేసిన బీఆర్ఎస్ నాయకులు
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ-విలేకరుల బృందం

ఆర్మూర్: బీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులు పూజా నరేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకరి రవి, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు పృథ్వి, బీఆర్ఎస్ కార్యకర్తలు మీరా శ్రావణ్ శ్రీకర్ గిరీష్ లతీఫ్ హర్షద్ సాహెబ్ కా , గణేష్ బిఆర్ఎస్ యువజన కార్యకర్తలు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి :మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధకులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం మండల కేంద్ర శివారులోని కేసిఆర్ కాలనీలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అవమానాల నుంచి... అసమాన విజయాల వరకు సాగిన కేసీఆర్ ఉద్యమ ప్రస్థానం తెలంగాణ రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మలావత్ ప్రకాష్, నాయకులు ఇంద్రాల రాజు, ఏనుగు రాజేశ్వర్, మైలారం సుధాకర్, బద్దం రాజశేఖర్, మల్యాల సుభాష్ గౌడ్, కొత్తపల్లి రఘు, రెంజర్ల మహేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోధన్ :మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినవేడుకలను బోధన్ మండలం, పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్ కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు.అనంతరం శక్కర్ నగర్ చౌరస్తాలో స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రజాక్, ప్రసాద్ ,రవిశంకర్ గౌడ్, శంకర్ గౌడ్, నరేష్ కుమార్, ప్రవీణ్ కుమార్ జాదవ్, అహమ్మద్, సాగర్, నాసిర్, జక్క సంజీవ్ పటేల్,మహేందర్,మహేష్ తదితరులు పాల్గొన్నారు .

సాలూర మండలంలో....

సాలూర మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు బస్టాండ్ వద్ద కేక్ కట్ చేశారు.జాడీజమాల్ పూర్ గ్రామంలో మొక్కలు నాటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.కార్యక్రమంలో వెంకటిపటేల్, సాయన్న, సంజీవ్ పటేల్, దత్తు, హన్మండ్లు,గంగాధర్ పటేల్, సాయిలు,సంగు, జాడీ మజార్ పాల్గొన్నారు.

రెంజల్ :మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం సమీపంలో ఈఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శేషు గారి భూమా రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. నాయకులు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూమా రెడ్డి, ఎండి మౌలానా, తెలంగాణ శంకర్, వికార్ పాషా, గోపాల్ రెడ్డి, పాముల సాయిలు, తిరుపతి రాము, కుర్మే సాయిలు, సంతోష్, అన్వర్, ముఖిద్, పార్థరాజు బోర్గం లక్ష్మణ్, భూమేష్, యువజన నాయకులు పిల్లల ప్రవీణ్, జాదవ్ రాజు, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

మండలంలోని వీరన్న గుట్ట తండా బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు జాదవ్ రాజు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన పురస్కరించుకొని తన ఇంటి ఆవరణలో మొక్కలు నాటారు.

మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందరంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసిన అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పూర్ణానందం, మాజీ ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బద్దం శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ జన్మదిన వేడుకలు డిచ్‌పల్లి, ఇందల్ వాయి మండల కేంద్రాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, మాజీ ఆర్టీసీ చైర్మన్, రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ జన్మదినం సందర్భంగా మీర్జాపూర్ లోని అమ్మవారిని అలయంను డిచ్ పల్లి బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు శక్కరి కోండ కృష్ణ అధ్వర్యంలో దర్శించికొని ప్రత్యేక పుజలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో పండ్లు పంపిణీ చేశారు.ఇందల్ వాయి, డిచ్ పల్లి మండల కేంద్రలలోని ఆర్టీసీ బస్టాండ్ లో మండల అధ్యక్షులు చిలువెరి గంగా దాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ధర్పల్లి యుత్ నాయకులు మోహమ్మద్ నజీర్, పాశం కుమార్, బిరిష్, బుసని అంజయ్య,చింతల దాస్, క్రాంతి కుమార్,నల్లవెల్లి సాయిలు,ఒడ్డం నర్సయ్యనీరడీ పద్మారావు, జైపాల్, గిరి, అంజయ్య, తిరుపతి, షేక్ నయిం, సతీష్ రెడ్డి, ప్రవీణ్, జాకీర్, నర్సయ్య, వినోద్, రవీందర్, శ్రీను తెరాస నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల్కొండ :మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాగర్ యాదవ్, షాహిద్, ఫయాజ్ అలీ, ఇఫ్తేఖార్, కన్న పోశెట్టి, బాలరాజ్ పాల్గొన్నారు.

కంఠేశ్వర్ :మాజీ సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ముందుగా మొక్కను నాటి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్, నగర అధ్యక్షులు సిర్ప రాజు, మాజీ నూడ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, సుజిత్ సింగ్ ఠాకూర్, సుదాం రవిచందర్, సత్య ప్రకాష్, కొత్తూర్ లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

ఆర్మూర్ :ఆలూర్ మండల కేంద్రంలో కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి, జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కళ్లెం మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ దుమ్మాజి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు క్రాంతి, యువ నాయకులు సూరిరెడ్డి, సందీప్ బంజ జాన్, చరణ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కంఠేశ్వర్ : బీఆర్ఎస్ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న నాయకులు



డిచ్‌పల్లి : కేక్‌కట్‌చేస్తున్న నాయకులు

కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే బిగాల



కంఠేశ్వర్ : తెలంగాణ మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ఎర్రవల్లిలో నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు, కల్వకుంట్ల చంద్రశేఖర రావును కలిసి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు తెలంగాణ చరిత్రకు సంబంధించిన ఫోటో ఆల్బమ్ ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అందజేశారు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

నవతెలంగాణ-మోర్తాడ్




మృతులు (ఫైల్)

తిమ్మాపూర్ గ్రామంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదంకి గురై ఇద్దరు వ్యక్తులు మృతి చెందినట్లు ఎస్సై విక్రం తెలిపారు. సంఘటన వివరాలు ఇలాగా ఉన్నాయి. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ సోహెల్(3), మహమ్మద్ సుమీర్(28) ద్విచక్ర వాహనంపై గ్రామంలోని తమ పాత ఇంటి నుండి నూతన నివాసానికి బైక్‌పై వస్తున్నారు. ఈక్రమంలో రహదారి పక్కన ఉన్న ఇనుప స్తంభానికి ఢీకొని తీవ్రంగా గాయపడి మృతి చెందారు. మృతుడు సోహెల్ భార్య మహమ్మద్ రజియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రం తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పుట్టినరోజు వేడుకలు

- కేక్‌కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు



బాజిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

నవతెలంగాణ-మోపాల్

నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పుట్టినరోజు సందర్భంగా పలువురు నాయకులు సోమవారం ఆయన స్వగృహంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి నరేష్, ఈఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో పుట్టినరోజు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

రూరల్ మాజీ ఎంఎల్ఏ బాజిరెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన స్వగృహంలో ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఈగ సంజీవ రెడ్డి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బాజిరెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన నివాసం వీఆర్ఎస్ కార్యకర్తలతో కోలాహలంగా మారింది. కార్యక్రమంలో బోర్గం మాజీ సర్పంచ్ ఈగ శ్రీనివాస్ రెడ్డి, బోర్గం బి అర్ ఎస్ గ్రామ అధ్యక్షులు నర్సారెడ్డి, బాల్ రెడ్డి, ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గాధరి సంజీవరెడ్డి, బి అర్ ఎస్ మైనార్టీ యువ నాయకుడు సయ్యద్ నాభి తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి



చలోహైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నేడు నిర్వహించే ఆర్ఎంపిల చలో హైదరాబాద్ కార్యక్రమం పోస్టర్లను సోమవారం నగరంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో నిర్వహించారు. ఈసందరంగా పీఎంపీ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పుల్గం మోహన్ మాట్లాడుతూ..2009లో నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలోని ఆర్ఎంపి వైద్యులకు తగు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు కూడా అందజేశారని తెలిపారు. గ్రామీణ వైద్యులకు కనీస గుర్తింపు కూడా లేకుండా పోయిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రజాపాల సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పీఎంపీ, ఆర్ఎంపివైద్యుల వృత్తిపరమైన శిక్షణ ఇచ్చి తగు గుర్తింపు ఇవ్వాలని ఆయన కోరారు. ఆత్మగౌరవ సభకు జిల్లా నలుమూలల నుంచి ఆర్ఎంపీ, పీఎంపీలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సభకు ఎమ్మెల్సీలు ఎం కోదండరాం, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో అసోషియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రవి వర్మ, జాయింట్ సెక్రెటరీ రాములు, కార్యదర్శి గోపి, మండల అధ్యక్షుడు సత్యనారాయణ, కార్యదర్శి వహీద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అశ్వక్ నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

కాలిపోయిన మృతదేహం లభ్యం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రాయన్ పల్లి గ్రామ శివారులో ఒక కాలిపోయిన గుర్తు తెలియని మగ వ్యక్తి శవం లబించిందని, వయసు 30 నుంచి 40 సంవత్సరాల మధ్యలో ఉంటుందని ఇందల్ వాయి ఎస్ హెచ్ ఓ మనోజ్ కుమార్ తెలిపారు. చంద్రయాన్ పల్లి శివారులో శవం ఉన్నట్లు తెలిసిన వెంటనే ఘటన స్థలానికి వెళ్ళి పరిశీలించారు. గుర్తుతెలియని శవంపై నావి బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడని, వైట్ కలర్ షర్టు దానిపై బ్లాక్ కలర్ లైన్స్‌తో కూడి ఉందన్నారు.మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా శవంను గుర్తుపడితే ఈ క్రింది నెంబర్లకు వివరాలు తెలపాలని సూచించారు. ఇందల్‌వాయి ఎస్‌హెచ్ ఓ మనోజ్ కుమార్ ఫోన్ నెంబర్- 8712659854, డిచ్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కే.మల్లేష్ ఫోన్ నెంబర్ - 8712659851కు సమాచారం అందజేయాలని కోరారు.

తప్పి పోయిన వ్యక్తి బంధువులకు అప్పగింత

నవతెలంగాణ-కంఠేశ్వర్

తప్పిపోయిన వ్యక్తిని వెతికి ఆయన బంధువులకు అప్పగించినట్లు రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ సాయిరెడ్డి సోమవారం తెలిపారు. ఈనెల 14వ తేదీన నాందేడ్ పట్టణానికి చెందిన షేక్ బాబా కరీంనగర్ లోని తన చిన్న కూతురు ఇంటి నుంచి నాందేడ్ కు బయలుదేరుటకు కరీంనగర్ రైల్వే స్టేషన్ నుండి రైలులో బయలుదేరి నిజామాబాదు రైల్వే స్టేషన్లో దిగి కనిపించకుండా పోయాడు. దీనిపై ఆయన కూతరు దరఖాస్తు ఇవ్వగ మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కేసుపై స్పెషల్ టీంను ఏర్పాటు చేసి ఆయన గురించి వాకబు చేయగా నిజామాబాద్ నుండి ట్రైన్‌లో నాందేడ్ కు అని బయలు దేరి నిద్రలో ముఖేడ్ రైల్వేస్టేషన్‌లో దిగి తెలియక అక్కడే ఉండి ఉండిపోయాడు. రైల్వే సిబ్బంది ముఖేడ్‌లో సీసీ కెమెరాలు చెక్ చేయగా అక్కడ దిగినట్టు కనిపించాడు. ఆయన్ను తీసుకొచ్చి సోమవారం నిజామాబాద్ రైల్వేస్టేషన్ కు తీసుక వచ్చి ఆయన బంధువులను పిలిపించి అప్పగించినట్లు తెలిపారు.

జర్నలిస్టులకు అండగా ఉంటా

- ఎంపీ ధర్మపురి అరవింద్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రజల కోసం పనిచేస్తున్న జర్నలిస్టులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఎంపీ ధర్మపురి అరవింద్ జర్నలిస్టుల వరుస మరణాలు బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఒత్తిళ్ల తగ్గించుకుంటు జర్నలిస్టుల ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. జిల్లాకు పసుపు బోర్డు సాధించిన తర్వాత తొలిసారిగా నిజామాబాద్‌లో పర్యటించిన అరవింద్‌ను జర్నలిస్టులు మర్యాద పూర్వకంగా కలిశారు. సుభాష్ నగర్‌లోని తన నివాసంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లాలో తాజా రాజకీయ పరిస్థితులు అభివృద్ధి పనులు తదితర అంశాలపై చర్చించారు. ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరుస మరణాలు బాధాకర మన్నారు. అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్ ద్వారా ఆపద సమయంలో బీజేపీ నాయకులకు ఆదుకుంటు న్నానని, ఫౌండేషన్ సేవలకు జర్నలిస్టులకు వర్తింపజేసే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు. జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటీ కార్యకలాపాలను ఎంపీ అడిగి తెలుసుకు న్నారు ఎంపీ ని కలిసిన వారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ శేఖర్ ట్రైజింగ్ కార్యదర్శి మోహన్ సీనియర్ జర్నలిస్టులు ప్రమోద్, ప్రసాద్ శ్రీనివాస్, దేవీదాస్, సుదర్శన్ ఆంజనేయులు, అహ్మద్, భూపతి పాల్గొన్నారు.

విద్యార్థుల ఉన్నతికి విద్యావికాస్ కృషి

- 30వ వార్షికోత్సవంలో ఏసీపీ శ్రీనివాస్

నవతెలంగాణ-బోధన్

విద్యార్థుల ఉన్నతికి కృషి చేస్తున్నది విద్యావికాస్ విద్యాసంస్థ అని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు.సోమవారం బోధన్ పట్టణంలోని విద్యావికాస్ 30వ వార్షికోత్సవ సంబరాలలో పాల్గొని మాట్లాడారు.ఈ సంధర్బంగ ఆయన మాట్లాడుతూ విద్యార్థులను క్రమశిక్షణతో తీర్చిదిద్దుతున్న విద్యాసంస్థ విద్యావికాస్ అని కొనియాడారు.అలాగే విద్యార్థులు సెల్ ఫోన్ లతో కాలక్షేపం చేయకుండా చదువుతూ ముందుకు సాగాలని సూచించారు. భవిష్యత్తులో ఈ విద్యాసంస్థ మరిన్ని వేడుకలను, సంబరాలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో విద్యాసంస్థ అధినేత యార్లగడ్డ శ్రీనివాస్, లయన్స్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు బసవేశ్వరరావు, మాజీ లయన్స్ గవర్నర్ లక్ష్మి పలు విద్యాసంస్థ ప్రతినిధులు కృష్ణ మోహన్, సుబ్బారావు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.





కార్యక్రమంలో పాల్గొన్న ఏసీపీ శ్రీనివాస్, విద్యాసంస్థ అధినేత యార్లగడ్డ శ్రీనివాస్, తదితరులు

వరిలో నీటి యాజమాన్య పద్ధతి పాటించాలి

నవతెలంగాణ-కమ్మర్ పల్లి

వేల్పూర్ మండలంలోని పడగల్ గ్రామ రైతు వేదిక భవనంలో సోమవారం డాక్టర్ రెడ్డిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరి పంటలో నీటి యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పడగల్ గ్రామ వ్యవసాయ విస్తీర్ణ అధికారి సాయిరాం రాజ్ మాట్లాడుతూ ఫౌండేషన్ నిర్వహించే కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఫౌండేషన్ ప్రతినిధి చింత శ్రీనివాస్ మాట్లాడుతూ .. డిఎస్ఆర్ పద్ధతి, తడి పొడి విధానం, డ్రమ్ సీడర్ పద్ధతి పై అవగాహన కల్పించారు. వీటి ద్వారా వరి సాగులో కూలీల కొరతను అధిగమించి తక్కువ ఖర్చుతో ఆదాయం పెంచుకోవచ్చని తెలిపారు. వరి సాగులో నీటిని ఆదా చేసుకునే పద్ధతులను రైతులు అమలు చేసుకోవాలన్నారు. వరిలో కలుపు తొలగించిన తర్వాత పొట్ట దశ వచ్చే సమయం వరకు ఎక్కువ నీరు అవసరం ఉండదని, కేవలం 45 తడులతో తడి పొడి విధానం పాటించి సాగు చేయవచ్చని సూచించారు. నీరు వృధా కాకుండా యాసంగిలో పంట చివరి దశ వరకు పొలాలకు సాగు నీరు పెట్టుకోవచ్చు అన్నారు. ఈ విధానంలో 30 సెంటీమీటర్ల ఎడబ్ల్యుడి పైపును 15 సెంటీమీటర్ల వరకు రెండు సెంటీమీటర్ల ఎడంలో రంధ్రాలు చేసుకొని, జల్లెడ మాదిరి తయారు చేసుకుని దీన్ని పొలం గట్టు నుంచి మీటర్ దూరంలో రంధ్రాలు భూమికి సమాంతరంగా మునిగిపోయేలా అమర్చుకోవాలని సూచించారు. భూ ఉపరితలం నుంచి ఐదు సెంటీమీటర్ల వరకు నీరు కిందకు పడిపోయినప్పుడు ఐదు సెంటీమీటర్ల మాత్రమే నీటిని అందించాలని రైతులకు సూచించారు. ఈ పద్ధతి పాటిస్తే నీటి వృధాను అరికట్టడంతో పాటు వరి పంట నుండి వెలువడే మీథేన్ వాయు వల్ల కలిగే గ్లోబల్ వార్మింగ్ ని తగ్గించవచ్చు అన్నారు. తద్వారా నుంచి 30శాతం దిగుబడి సాధించవచ్చు అని తెలియజేశారు. క్షేత్రస్థాయిలో అవగాహనతో పాటు రైతులకు ఏడబ్ల్యుడి పైపులు ఉచితంగా అందజేశారు. రైతులు వరి పంట కొయ్యలను కాల్చవద్దని వారు సూచించారు. వాతావరణం, పర్యావరణంపై ఫౌండేషన్ కార్యక్రమం వివరాలు వివరించారు. కార్యక్రమంలో గ్రామ రైతులు రాజేశ్వర్, శ్రీనివాస్, రాజశేఖర్, గంగాధర్, రంజిత్, దశరథ్, రాజేష్, రమేష్, చిన్న భోజన్న, మల్లయ్య, రంజిత్, సంతయ్య, తలారి జాన్ రాజు, నేరెళ్ల రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



నీటియాజమాన్యం గురించి వివరిస్తున్న ఫౌండేషన్ ప్రతినిధి

ప్రజాపాలన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-ముప్కాల్

ప్రజాపాలన కేంద్రంను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో నరేష్ ఆనంద్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సర్వేలో వివరాలు తెలుపని వారి కోసం ప్రభుత్వం మరోమారు అవకాశం ఇవ్వడం జరిగిందని అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రంలో వివరాలు అందజేయాలని కోరారు. ఈ నెల 28 వరకు ప్రజాపాలన సేవా కేంద్రం కొనసాగుతుందని అన్నారు..

నాళేశ్వర్‌లో కంటి శిబిరం

నవతెలంగాణ- నవీపేట్

మండలంలోని నాలేశ్వర్ గ్రామపంచాయతీ వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. మోతి బిందు ఉన్నవారికి ఆపరేషన్ కొరకు సిఫార్సు చేశారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సరిన్, వైద్యులు హనుమంతరావు, రాజు, పోశెట్టి మరియు స్థానికులు పాల్గొన్నారు.